ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739
# తెలుగోడు
EENAATI TELUGODU.. Telugu Daily
https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక - 15 | సోమవారం 13 అక్టోబర్ 2025 | పేజీలు - 8 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Nellore, chittoor, Tirupati

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +


మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...
బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

## విద్యార్థుల సంక్షేమ వసతి గృహాలపై
# ప్రభుత్వాల సవతి ప్రేమ




- ఓట్ల పథకాలపై వున్న శ్రద్ధ సంక్షేమ హాస్టళ్లపై లేదు..
- విద్యారంగంపై ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిర్లక్ష్యం..
- కార్పొరేట్ విధానాలతో అంగడి సరుకుగా విద్య..
- తగినన్ని బాత్‌రూంలు, మరుగుదొడ్లు ఏవీ..
- శుద్ధజలం లేక విద్యార్థులకు వెంటాడుతున్న రోగాలు..
- అస్వస్థత, మరణాలు సంభవించినప్పుడే స్పందన

**తెలుగోడు, ప్రతినిధి**

సంక్షేమ హాస్టళ్ళపై ఉభయ తెలుగురాష్ట్రాల ప్రభుత్వాలు సవతి ప్రేమను చూపిస్తున్నాయి. పైన పటారం, లోన లొటారం అన్న చందంగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు చూడాటానికి బైటికి శుభ్రంగా కనిపించినా లోపల మాత్రం సరైన మౌలిక వసతులు కరువై ఈ ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లే విద్యార్థుల ప్రాణాలు తీస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పదుల సంఖ్యలో పిల్లలు ఇటీవలి కాలంలో మృత్యు ఒడికి చేరారు. ఇందుకు రకరకాల కారణాలు ఉన్నాయి. అయితే అన్ని కారణాలు ఒకే విధంగా ఉన్నాయి. ఇందులో సర్కార్ వారి నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. విద్యారంగం, సంక్షేమ హాస్టళ్ల విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాల్లో నిర్లక్ష్యం తాండవిస్తోంది. ఓట్ల పథకాలపై ఉన్న శ్రద్ద హాస్టళ్లపై లేదు. పాఠశాలల అభివృద్ధిపై లేదు. వైద్యరంగం అభివృద్ధిపై లేదు. సర్కార్ వారి మాటలు నమ్మి పిల్లలను హాస్టళ్లకు పంపిన తల్లిడదండ్రులు క్షోభకు గురవుతున్నారు. సాంఘిక,

మిగతా 2లో

## వైసీపీ నేతలను ప్రజాకోర్టులో
# దోషులుగా నిలబెడతాం

- హైదరాబాద్ అభివృద్ధికి 30ఏళ్లు పట్టింది, విశాఖ అభివృద్ధికి 10ఏళ్లు చాలు..
- రాష్ట్రానికి 120 బిలియన్ డాలర్ల పెట్టుబడుల రాక..
- విశాఖకు గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ లాంటి సంస్థలు..
- ఏఐ డేటా ఎడ్జ్ సెంటర్ ప్రారంభోత్సవంలో మంత్రి నారాలోకేష్...

**విశాఖపట్నం, అక్టోబర్ 12 :**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ చేసిన స్కాంలు అన్నింటిని బయట పెడుతామని హెచ్చరించారు. తప్పు చేసిన వైసీపీ నేతలని ప్రజా కోర్టులో దోషులుగా నిలబెడ తామని వార్నింగ్ ఇచ్చారు. టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలకి 99 పైసలకి భూమిని



మిగతా 2లో

## ఉక్రెయిన్‌కు టోమాహక్ క్షిపణి



2లో

అమెరికాకు రష్యా హెచ్చరిక

## బీహార్ లో ఎన్డీఏ పక్షాల సీట్ల సర్దుబాటు

2లో



నవంబర్, 6, 11వ తేదీలలో ఎన్నికలు, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు



ఎన్డీఏ అంటే.. నారా ..
# నకిలీ డిస్టలరీస్ అమ్మకాలు

- నకిలీ మద్యం అమ్మకాలపై సమాధానం చెప్పలేక చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్
- ఆడవారి పుట్టుకనే అపహాస్యం చేసిన చంద్రబాబు
- మాజీ మంత్రి ఆర్కె రోజా...

**నగరి, అక్టోబర్ 12 :**

ఏపీ నకిలీ మద్యం కేసులో వాస్తవాలను, కమీషన్లను సీబీఐ బయటకు తీయాలని మాజీ మంత్రి ఆర్కే రోజా. డిమాండ్ చేశారు. ఆదివారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఏపీలో ఎన్డీఏ అంటే నారా నకిలీ డిస్టిలరీస్ అమ్మడమే అంటూ ఎద్దేవా చేశారు. నకిలీ మద్యం మీద సమాధానం చెప్పలేక చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. ఆడవారి పుట్టుకనే చంద్రబాబు అపహాస్యం చేశారు అంటూ ఘాటు విమర్శలు చేశారు.'ప్రజలకు మద్యాన్ని దూరం చేసి ప్రజల ఆరోగ్యాన్ని వైఎస్ జగన్

మిగతా 2లో

## మద్యం కుంభకోణంపై
# రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నిరసనలు

నేడు నియోజకవర్గ కేంద్రాల్లో నిరసనలు చేబట్టాలని పిలుపు



2లో

# బంజారాలకు అన్ని రంగాల్లో అవకాశమివ్వాలి



2లో

## 16న ఓర్వకల్లు డ్రోన్ హబ్‌కు
# ప్రధాని శంకుస్థాపన

- శ్రీశైల క్షేత్రం దర్శణంతో పాటు కర్నూలులో జీఎస్టీ సమావేశానికి ప్రధానికి ఆహ్వానం
- పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు
- ప్రధాని పర్యటన నేపథ్యంలో మంత్రి జనార్థన్‌రెడ్డి నాయకులు అధికారులతో సమావేశం

2లో



## టీడీపీ కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయండి



మునిసిపల్ చైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి

**తాడిపత్రి, అక్టోబర్ 12:**
పుట్లూరు రోడ్డులోని పద్మావతీ ఫంక్షన్ హాల్‌లో ఈనెల 13న నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకుల, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి కార్యాలయం ఆదివారం ప్రకటనలో తెలిపింది. తాడిపత్రి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు, జేసి కుటుంబ అభిమానులకు ఈనెల13న ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకుల, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో త్వరలో రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహాల గురించి టీడీపీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. ఈ సమావేశానికి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి, మునిసిపల్ చైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పాల్గొననున్నారు. పట్టణంలోని ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఈ సమావేశానికి హాజరుకావాలని కోరింది. మధ్యాహ్నం భోజన కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు మార్కెట్ యార్డ్ ఆవరణలో మార్కెట్ యాడ్ చైర్మన్‌గా భూమా నాది.. ఈ కార్యక్రమానికి టీడీపీ , జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు హాజరు కావాలని కోరింది.



ఐదుకల్లు సదాశివన్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్న సీపీఐ నేతలు

## ఘనంగా ఐదుకల్లు సదాశివన్ 37వ వర్ధంతి

**పెద్దపప్పూరు, అక్టోబర్ 12:**
పెద్దపప్పూరు మండల కేంద్రంలో ఐదుకల్లు సదాశివన్ 37వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ పెద్దపప్పూరు మండల కార్యదర్శి చింతా పురుషోత్తం హాజరయ్యారు. ముందుగా సదాశివన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమకారుడు, బ్రిటిష్ పాలకులను ఆణిచిచేసిన విప్లవ కెరటం ఐదుకల్లు సదాశివన్ అని అన్నారు. హరిజనుల సేవలో తరించిన హరిజనోద్యమకారుడని కొనియాడారు. జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో అనితర సాధ్యమైన కృషిచేసిన గొప్ప యోధుడు ఐదుకల్లు సదాశివన్ అని అన్నారు. సదాశివన్ సేవలు ఉమ్మడి జిల్లాలో ప్రజలు ఉన్నంతకాలం నిలిచిపోతాయన్నారు. 1912 డిసెంబర్ 29న అప్పటి ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలోని బళ్లారి జిల్లా రాయదుర్గంలో చెన్నప్ప. సన్నమ్మ దంపతులకు సదాశివన్ జన్మించారన్నారు. చిన్న వయసులోనే జాతీయ ఉద్యమానికి అంకితమయ్యారని, ఈ క్రమంలో కఠోరమైన జైలు శిక్ష అనుభవించారన్నారు. ఈ కార్యక్రమంలో లింగం, కొండయ్య, తలారి రామకృష్ణ, రంగా తదితరులు పాల్గొన్నారు.



చందన గ్రామంలో కండక్టర్ ఆనంద్ ఇంట్లో దొంగలు తలుపులు పగలు కొట్టిన దృశ్యం

## చందనలో మరోసారి చోరీ

### మూడున్నర తులాల బంగారం, 10 తులాల వెండి, రూ .8 వేల నగదు చోరీ.. యాడికి మండలంలో వరుస చోరీలతో ప్రజల బెంబేలు.

**యాడికి, అక్టోబర్ 12 :**
యాడికి మండలంలో వరుస చోరీలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రెండు రోజుల క్రితం ఐదు ఇళ్లలో ఒకేరోజు చోరీలకు పాల్పడిన ఘటన మరవక ముందే శనివారం రాత్రి మండల పరిధిలోని చందన గ్రామం లో ఆర్టీసీ కండక్టర్ ఆనంద్ ఇంటిలో గుర్తుతెలియని దొంగలు చోరీకి పాల్పడి మూడున్నర తులం బంగారం, 10 తులాలు వెండి,8 వేల నగదు దోచుకెళ్లినట్లు బాధితులు వాపోతున్నారు. అంతేకాక శనివారం రాత్రి గత 5 ఇళ్లల్లో చోరీచేసిన శాంతినగర్ ఆవరణంలోనే తిరిగి శనివారం కూడా దొంగలు చోరీ చేయడానికి ప్రయత్నించగా కాలనీవాసులు వెంట పడడంతో చెట్లల్లో దూరి తప్పించుకొని వెళ్లారని కాలనీవాసులు తెలిపారు . అయితే ఇంత జరుగుతున్న పోలీసులు అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదని ఇప్పటికే మండలంలో నీటి మోటర్లు చోరీ జరిగిన ఇప్పటివరకు దొంగలను పట్టుకోలేదు. డిప్పు పరికరాలను చోరీ చేసిన. విద్యుత్ డిపిలో కాపర్ వైర్ చోరీ జరిగినప్పటికీ ఇప్పటివరకు దొంగలను ఒక్కరిని పట్టుకోలేకపోవడం పది రోజుల కిందట సీఐ కార్యాలయం వెనకాలే ఇంటి బీగాలు బీరువా బీగాలు పగలగొట్టడం అయితే ఇంట్లో ఏమీ లేకపోవడంతో అప్పుడు ఆ ఇంటి వద్ద పోలీసులు వచ్చారు చూశారు వెళ్లారు. గత మూడు రోజుల నుండి మళ్లీ దొంగతనాలు జోరుగా ప్రజల ఇళ్లపై చోరీ చేస్తున్న పోలీసులు వచ్చారు. చూశారు. వెళ్లారు. అంటూ ప్రజలు అనుకుంటున్నారు. గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు అందులో దొంగలు కనిపించడం లేదా అంటూ



ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పటికైనా చోరీలపై పోలీసులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ప్రజలు కోరుతున్నారు.



చందనలో జరిగిన చోరీపై పరిశీలిస్తున్న పోలీసులు

## సంఘ్ శతాబ్ది ఉత్సవాలు



అనంతపురం జూనియర్ కళాశాలలో సంఘ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించిన దృశ్యం

**ఆత్మకూరు, అక్టోబర్ 12:**
అనంతపురం జూనియర్ కళాశాలలో కమలానగర్ ఏరియాకు సంబంధించి సంఘ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత జిల్లా విద్యాధికారి పగడాల లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ముఖ్య వక్తగా విచ్చేసిన విద్యా భారతి క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అనంతపురం నగరంలో ప్రతి బస్తీలోనూ సంఘ శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారన్నారు. సంఘం ప్రారంభమై 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలు జరుగుతున్నాయన్నారు. ప్రపంచం శక్తిని పూజిస్తుంది. విజయదశమి శక్తి ఆరాధన పర్వదినం అన్నారు. సంఘం 1925లో విజయదశమి నాడే ప్రారంభమైందని పరమ పూజనీయ సరసంఘచాలక్ డాక్టర్ హెడ్గేవార్ చిన్నపిల్లలను చేరదీసి సంఘ శాఖ ప్రారంభించారన్నారు. మనం ఆరాధించే అందరి దేవతల చేతులలో ఆయుధాలు ఉన్నాయని విజయదశమి పర్వదినాన ఆయుధ పూజ కూడా చేస్తున్నామన్నారు. వనవాసం బయలుదేరిన రామలక్ష్మణుల చేతులలో, పాండవుల చేతులలో కూడా ఆయుధాలు ఉన్నాయని దుష్టశిక్షణార్థమై భగవంతుడు కూడా ఆయుధాలు ధరించాడన్నారు. ఆయుధాలు ధరించేవాడు బలవంతుడు. సంఘ కార్యకర్త కూడా అజయ్యాంచ విశ్వస్య దేహీశ శక్తిమ్ శక్తిని ప్రసాదించమని భరతమాతను వేడుకుంటున్నాడు. వైద్య విద్యను అభ్యసించిన డాక్టర్ జి అకలంక దేశభక్తుడని, స్వతంత్ర పోరాట సమయంలో అనుశీలన సమితిలో పనిచేశాడన్నారు. సమాజ హితం



సంఘ శతాబ్ది ఉత్సవాలలో ప్రసంగిస్తున్న విద్యాభారతి క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి

కోరేవాడు విప్లవ మార్గంలో పయనించ రాదని ఆ మార్గం నుంచి బయటకు వచ్చి దేశసేవకు జీవితాన్ని అర్పణ చేశాడన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ మీరు రక్తం ఇవ్వండి నేను స్వాతంత్రం ఇస్తానన్నాడు. ఇలాంటి మహనీయులు సంపాదించిన స్వాతంత్ర్యము దేశంలో సమైక్యత సాధించలేకపోయిందన్నారు. కులాలకుతీతంగా అందరినీ సంఘటిత పరచడమే సంఘము యొక్క ఉద్దేశమన్నారు. సంఘంలో తదనంతరం అనేక శాఖలు ఆవిర్భవించాయని, విశ్వహిందూ పరిషత్, విద్యార్థి పరిషత్, విద్యా భారతి, సేవా భారతి, సక్షమ్, వంటి సంస్థలు స్థాపింపబడి దేశ సేవ ముఖ్యంగా భావించి పనిచేస్తున్నాయన్నారు. సంఘం ఏ మతానికి వ్యతిరేకంకాదని, దేశద్రోహులకు మాత్రం వ్యతిరేకమని పేర్కొన్నారు. హిందుత్వం మతం కాదని ఇది ఒక జీవన విధానం అని అత్యున్నత న్యాయస్థానం పేర్కొన్న విషయం మరువరాదన్నారు. ఈ దేశానికి స్వాతంత్రం వచ్చాక సంఘాన్ని అణచివేయడానికి కృషి చేసిందన్నారు. సంఘంలో వ్యక్తినిష్టలేదని, తత్వనిష్ట మాత్రమే ఉందని, ఈనాడు ఆర్థిక సమస్యలో చిక్కుకోలేదన్నారు. స్వయంసేవకుడు తను మన ధన పూర్వకంగా సంఘం కోసం ఆలోచిస్తాడన్నారు. రాబోయే రోజులలో పంచ పరివర్తన ద్వారా శక్తివంతమైన దేశంగా మన దేశాన్ని దర్శించాలని, ప్రపంచ దేశాలు చూసి గర్వించే దిశగా భారత్ ను తీర్చిదిద్దే ప్రయత్నంలో స్వయంసేవకు నిరంతర కృషి చేస్తాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్వయం సేవకులు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐదుకల్లు సదాశివన్ వర్ధంతి

**తాడిపత్రి, అక్టోబర్ 12:**
తాడిపత్రి మండలం గన్నెరవారిపల్లి పంచాయితీలోని శ్రీ అన్నపూర్ణమ్మ కాలనీలో ఆదివారం మహామనిషి ఐదుకల్లు సదాశివన్ 37వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సదాశివన్ చిత్రపటానికి వ్యవసాయ, కార్మిక సంఘం జిల్లా అద్యక్షుడు రంగయ్య, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అద్యక్షుడు రామాంజనేయులు, సీపీఐ తాడిపత్రి మండల కార్యదర్శి నాగరంగయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రంగయ్య మాట్లాడుతూ జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో అనితర సాధ్యమైన కృషి చేసిన గొప్ప యోధుడు ఐదుకల్లు సదాశివన్ అన్నారు. స్వాతంత్ర సమరయోధుడుగా ౧, హరిజనోద్యమ నాయకుడుగా, కమ్యూనిస్టుగా సదాశివన్ సేవలు ఉమ్మడి జిల్లాలో ప్రజలు ఉన్నంతకాలం నిలిచిపోతాయన్నారు. 1912 డిసెంబర్ 29వ తేదీన నాటి ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలోని బళ్లారి జిల్లాలో ఉన్న రాయదుర్గంలో చెన్నప్ప, సన్నమ్మ దంపతులకు జన్మించారని, చిన్న వయసులోనే జాతీయ ఉద్యమానికి అంకితమయ్యారని, ఈక్రమంలో కఠోరమైన జైలు శిక్షను అతి చిన్న వయసులోనే అనుభవించారన్నారు. జాతీయ ఉద్యమానికి స్ఫూర్తి కలగజేయడం ఆ మహా వ్యక్తికే సాధ్యమైందన్నారు. హరిజనులను అంటరానివారిగా సమాజానికి దూరంగా ఉంచుతున్న వ్యవస్థపై తిరగబడి, వారి పిల్లల భవిష్యత్తు కోసం ఎర్రమల కొండప్పతో కలిసి అనంతపురం నగరం సాయి నగర్ లో హరిజన హాస్టల్ స్థాపించి, రైతులు దగ్గరకు వెళ్లి ధాన్యం సేకరించారన్నారు. అగ్రకుల శక్తుల ప్రాధాన్యాన్ని తగ్గించకుండా దళిత, బడుగు వర్గాల సమాజ అభివృద్ధిలో బాగస్వాములను చేయడం సాధ్యం కాదని భావించి అనేక ఉద్యమాలు చేపట్టాడన్నారు. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య నేతృత్వంలో 1942లో ఏర్పడిన జిల్లా కమ్యూనిస్టు పార్టీ మొదటి శాఖలో సభ్యుడిగా చేరారని, జిల్లా వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీని విస్తరింప చేయడంలోను సదా శివన్ విశేషమైన కృషి చేశారన్నారు. ఒంటిపై ఒక జత, సంచిలో ఒక జత బట్టలతో ఉమ్మడి జిల్లాలో నలుదిక్కులా ఉన్న గ్రామాల్లో నెలలకొద్దీ



ఐదుకల్లు సదాశివన్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్న సీపీఐ నేతలు

పర్యటించి, రైతులతో పరిచయాలు చేసుకొని, చాలా దగ్గరగా వారి జీవితాలను, కష్టసుఖాలను పరిశీలించారన్నారు. దారిద్ర్యం, అసమానత్వం. కుల ప్రభావం, విద్య, అపరిశుభ్రత ఇలా అనేకమైన సమస్యలు వారి చుట్టుముట్టాయని గ్రహించి, నిర్మూలనకు కృషి చేశారన్నారు. రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభం కాగానే సామ్రాజ్యవాదం కమ్యూనిస్టు పార్టీని నిషేధించిందని, అనేకమంది కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలను దేశ రక్షణ నిబంధనల క్రింద జైళ్లలో నిర్బంధించారని, అల్లిపురం జైల్లో ఉన్న సమయంలో నండూరి ప్రసాద్ రావు, వై. ఈశ్వర్ రెడ్డి, పి.రామ్మూర్తి, కళ్యాణ్ సుందరం వంటి ఆంధ్ర. తమిళ కమ్యూనిస్టు ప్రముఖులతో సదాశిన్ గడిపారని, ఇక్కడ పూర్తిగా కమ్యూనిజం గురించి తరగతులు జరిగాయన్నారు. జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ శాఖ ఏర్పాటు చేయడంలోనూ, కార్యకర్తలు తయారు చేయడంలోనూ సదాశివన్ అలుపెరుగని కృషి చేశారని, ఐదుకల్ సదాశివన్ అంటే మనసా,వాచా, కర్మణా చెప్పేది ఆచరించే వారని, ఆచరించ గలిగేది మాత్రమే చెప్పేవారని, స్వచ్ఛమైన రాజకీయ జీవితం, అసమానతలకు తావులేకుండా మనుగడ సాగించారన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ నాయకులు గోపాలకృష్ణ, సూర్యనారాయణ, వ్యవసాయకార్మికులు సుంకమ్మ, రామలక్ష్మి, చెన్నమ్మ, నాగరాజు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎవరు ప్రతిపక్షం.. ఏదీ ప్రజాపక్షం...

**యాడికి, అక్టోబర్ 12 :**
మండల స్థాయిలో సాధారణంగా అధికార పార్టీలో నాయకుల మధ్య ఆదిపత్య పోరు ఎక్కువగా ఉంటుంది. సంపాదనకో. పరపతి పెంచుకోవడానికో అధికార పార్టీ నాయకుల మధ్య పొరపచ్చాలు ఉండటం ' సహజమే. అధికారం కోల్పోయి ప్రతిపక్ష స్థానంలో ఉన్న పార్టీ నాయకులు కలసికట్టుగా ప్రజా సమస్యలపై పోరాడుతూ తాము ప్రజా పక్షమని చాటుతూ కోల్పోయిన అధికారాన్ని చేజిక్కించుకునే ప్రయత్నం చేయాలి. ఇందులో భాగంగా తమ మధ్యనున్న మనస్పర్థలను, చిన్న చిన్న అభిప్రాయ భేదాలను పక్కన పెట్టి ప్రజాభిమానాన్ని చూరగొనాలి. కానీ యాడికి మండలంలో ప్రతిపక్షం ఎవరో.. ప్రజావక్షం ఎవరో అనే సందిగ్ధత కొనసాగుతోంది. మండలంలో ఎదురవుతున్న ప్రజా సమస్యలపై ప్రధాన ప్రతిపక్షం వైకాపా కంటే నామవర్త పార్టీల నాయకులే ఎక్కువగా పోరాడుతున్నట్లు కనిపిస్తోంది. యాడికి మండలంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన వైకాపా నాయకులు ఉన్నప్పటికీ మండల స్థాయిలో పోరాట పటిమ చూపుతున్న వారు పార్టీ కార్యకర్తలకే కాదు సామాన్య ప్రజలకు కూడా కనిపించడం లేదు. కనీసం ప్రజా సమస్యలపై వినతి పత్రమిచ్చే దిక్కు కూడా లేదు. నీదారి నీదే...నాదారి నాదే అనే విధంగా మండల నాయకులు వ్యవహరిస్తుండటంతో ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే పాత్రను సీపీఐ వంటి వామ పక్ష పార్టీల నాయకులే పోషిస్తున్నా రు. మండల వరిధిలో అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు ప్రజా ధనాన్ని, ప్రభుత్వ ధనాన్ని దోచుకొని దాచుకుంటున్నా ప్రధాన ప్రతిపక్షం ప్రశ్నించే పరిస్థితి కూడా లేదు.

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజల్లోని అసంతృప్తిని తమకు అనుకూలంగా మార్చుకునే అవకాశాన్ని స్వయంగా వారే కోల్పోతున్నట్లు చర్చ సాగుతోంది. వారపు సంత పేరుతో గొర్రెల పెంపకం దారులను పీడించుకు తింటున్నా.. ఉపాధి హామీలో బినామీల సునామీ సృష్టించి రూ. లక్షలు దోచుకు తింటున్నా.. బెల్టు దుకాణా లతో గ్రామాల్లో అశాంతిని కలిగిస్తున్నా.. చెరువు మట్టితో రూ.కోట్లు కొల్లగొడుతున్నా.. బోగస్ చేనేత సహకార సహకార సంఘాలతో అసలైన కార్మికుల కడుపు కొడుతూ మరోసారి అక్రమ సంపాదనకు తెరతీసినా, పంచాయతీ పాలన గాడితప్పినా బాధితుల తరపున ఆందోళన రాగం వినిపించాల్సిన ప్రధాన ప్రతిపక్ష నాయకులు మూగబోవడం విశేషం. పార్టీకి ఊపిరిపోసి బతికించిన ఓ నాయకుడు తనకు ప్రత్యేక గుర్తింపు లేదని, తన స్థాయి నియోజకవర్గ స్థాయి అని భావించి మండల స్థాయి. ప్రజా సమస్యలను గాలికి వదిలేయడం, పార్టీ కార్యక్రమాల్లో దురుగ్గా పాల్గొనక పోవడం, మండల స్థాయి పదవి, హోదా ఉన్నప్పటికీ పంచాయతీ పాలనను గాడిన పెట్టకుండా బంధుప్రీతికి ప్రాధాన్య తనిస్తున్నాడనే విమర్శలు ఎదుర్కోవడం విశేషం, సుదీర్ఘ రాజకీయ అనుభవ మున్న మరో నాయకుడు నియోజకవర్గ, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ప్పటికీ మరో పార్టీ నుంచి ఇక్కడికి వచ్చాననే ఆత్మన్యూనతో, తన కంటే ముందే బలపడిన నాయకుడి తీరు నచ్చకనో పార్టీ బలోపేతంలో గాని, ప్రజా సమస్యలపై గళం వినిపించడంలో గానీ చొరవ చూపలేకపోతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.

పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తమ పేర్లు మారు మోగించుకున్న గ్రామీణ ప్రాం తాలకు చెందిన మరో ఇద్దరు నాయకులు తమ గ్రామాలకే పరిమితమవడం, అప్పుడప్పుడు పార్టీ కార్యక్రమాలకు హాజరవడం మినహా మండల స్థాయి అధికార పార్టీ నాయకుల తీరును ప్రజలకు వివరించే ప్రయత్నమే చేయడం లేదనే విమర్శలు ఎదుర్కొంటున్నారు. తాము ఎంత పోరాడినా, నిధులు వెచ్చించినా అధికారం రాగానే తమను కరివేపాకులా తీసి పారేస్తారని, పది ఓట్లు చేతిలో లేకపోయినా మాటలు చెప్పేవారికే ప్రాధాన్యత ఇస్తారనే నిరాశలో ఓ ఉప సర్పంచి, కొందరు సర్పంచులు ఉండటంతో పార్టీపై ప్రభావం పడనుంది. మండల, గ్రామ స్థాయి నాయకుల మధ్య ఉన్న అభిప్రా య భేదాలను పక్కన పెట్టి ఆ పార్టీ కన్వీనరు పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానిస్తున్నా నాయకులు పెద్దగా ఆసక్తి చూపడం లేదనే విమర్శలు లేకపోలేదు.

గత వైకాపా ప్రభుత్వ హయాంలో చంద్రబాబు స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించినా తాడిపత్రి నియోజకవర్గంలోని 85 పంచాయితీలకు గానూ 29 పంచాయతీలను తెదేపా కైవసం చేసుకుంది. ప్రస్తుతం తెదేపాపై ప్రభుత్వ వ్యతిరేకత, మండల స్థాయి నాయకత్వంపై అవినీతి మర కలు వెరసి పంచాయతీ ఎన్నికల్లో వైకాపా ఏ మేరకు లబ్ధిపొందుతుందోనని ఆ పార్టీ కార్యకర్తలు, ప్రజల్లోనూ ఆసక్తి నెలకొంది.




బత్తలపల్లి పోలీస్ స్టేషన్

## బాలిక అదృశ్యం

### మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు..

బత్తలపల్లి, అక్టోబర్ 12:
?బత్తలపల్లి మండలం గుమ్మలకుంట ఎస్సీ కాలనీకి చెందిన నల్లబోయినపల్లి నాగలక్ష్మి తన కుమార్తె కనిపించడం లేదంటూ బత్తలపల్లి పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగలక్ష్మి భర్త నరసింహ బెంగళూరులో కూలిపని చేసుకుంటూ జీవిస్తున్నారు. వీరికి 16 సంవత్సరాల కుమార్తె ఉంది. ఆరు నెలల కిందట పాప ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ఆమెను సొంత ఊరైన గుమ్మలకుంటలో ఉంచారు. ఈ క్రమంలోనే శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో చిన్నారి తమ బంధువుల ఫోన్ తీసుకుని తల్లి నాగలక్ష్మితో మాట్లాడతానని చెప్పి ఇంటి నుంచి బయటికి వెళ్లింది. ఆ తర్వాత ఎంతసేపటికీ తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు ఆమె కోసం గాలించారు. ఎక్కడా ఆచూకీ లభించకపోవడంతో, కూతురు కనిపించకుండా పోయిందని తెలుసుకున్న నాగలక్ష్మి ఆదివారం బత్తలపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నాగలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి, తప్పిపోయిన నయన ఆచూకీ కోసం దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.



## నిండుకుండలా నాగార్జున సాగర్ జలాశయం

### 8 గేట్లు ఎత్తివేత..

**నల్లగొండ, అక్టోబర్ 12:**
నాగార్జున సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుంది. ఈ క్రమంలో సాగర్ జలాశయం నిండు కుండలా మారింది. దీంతో సాగర్ 8 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.ప్రస్తుతం ప్రాజెక్టు ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లో 1.16 లక్షల క్యూసెక్కులుగా ఉంది.ఇక సాగర్ కుడి కాల్వకు 10,040 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 7,353 క్యూసెక్కులు, పవర్ హౌస్‌కు 33,048 క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 64 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ పూర్తిస్థాయి, ప్రస్తుత నీటిమట్టం 590 అడుగులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి, ప్రస్తుత నీటి నిల్వ 312.04 టీఎంసీలుగా ఉంది.



## బంగాళాఖాతంలో మరో ఉపరితల ఆవర్తనం

**అమరావతి, అక్టోబర్ 12:**
బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం ప్రభావం వల్ల కొద్దిరోజులుగా ఏపీలో భారీ వర్షాలు కురిశాయి. పలు జిల్లాల్లో దంచికొట్టాయి. శ్రీకాకుళం నుంచి చిత్తూరు జిల్లా వరకు విస్తారంగా వర్షలు పడ్డాయి.ప్రత్యేకించి- కోస్తా జిల్లాలపై దీని తీవ్రత అధికంగా కనిపించింది. చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. ధవళేశ్వరం, ప్రకాశం బ్యారేజీ లక్షల క్యూసెక్కుల మేర వరద నీటిని డిశ్చార్జ్ చేశాయి. ఇప్పుడు తాజాగా బంగాళాఖాతంలో మరో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. దీని ఫలితంగా ఏపీలో మరో విడత విస్తారంగా వర్షాలు పడనున్నాయి. దీని ప్రభావంతో సోమవారం అల్లూరి సీతారామరాజు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కడప, అన్నమయ్య రాయచోటి, చిత్తూరు జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓమోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఉరుములు,మెరుపులతో వర్షాలు పడేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

ఈ రాత్రికి శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లోని కొన్నిప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. పిడుగుల పడే సమయంలో చెట్ల క్రింద నిల్చోకూడదని సూచించారు. భారీ వర్షాలు పడేటప్పుడు, ఈదురుగాలులు వీచేటప్పుడు హోర్డింగులు, శిథిలావస్థలో ఉన్న భవనాలు, గోడల వద్ద తలదాచుకోవద్దని కోరారు.



శ్రీ సిద్దేశ్వర స్వామికి పూలతో అలంకరణ

## హేమావతి శ్రీ సిద్దేశ్వర స్వామికి విశేష పూజలు

**అమరాపురం, అక్టోబర్ 12:**
మండల పరిధిలో హేమావతిలో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం స్వామికి అర్చకులు అభిషేకం, కుంకుమార్చన, రుద్రాభిషేకం,, విశేష పూజలు నిర్వహించారు. భక్తులు తెచ్చిన పూలతో శ్రీ సిద్దేశ్వర స్వామిని అలంకరణ చేశారు. వచ్చిన భక్తాదులకు మహా మంగళహారతి, తీర్థప్రసాదాలు అందజేశారు. కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు పాల్గొని తమ మొక్క బడులు తీర్చుకున్నారు. పూజా కార్యక్రమాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.



శ్రీ కెంచమాంబాదేవికి పూలతో అలంకరణ

## శ్రీ కెంచమాంబా దేవికి విశేష పూజలు

**అమరాపురం, అక్టోబర్ 12:**
మండల పరిధిలోని తమ్మడేపల్లి పంచాయితీ గౌడనకుంట గ్రామంలో వెలసిన శ్రీ కేంచమాంబాదీవి ఆలయం లో ఆదివారం వైభవంగా శ్రీ కెంచ మాంబా దేవికి అభిషేకం, కుంకుమార్చన , విశేష పూజలు అర్చకులు చిదానంద స్వామి, దొడ్డయ్య స్వామి నిర్వహించారు. భక్తులు తెచ్చిన పూలతో శ్రీ కెంచమాంబ దేవిని అలంకరణ చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కుబడులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తాదులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.




పోలీస్ కమిషనర్ సజ్జనార్‌ను సన్మానించిన గోవిందరాజు

## సజ్జనార్‌ని కలిసిన ఆలయ ధర్మకర్త గోవిందరాజు

**రోళ్ల, అక్టోబర్ 12 :**
హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.పి. సజ్జనార్‌ని శనివారం కొత్తపాళ్యం గ్రామంలో వెలసిన కొత్త తిరుపతి శ్రీవేంకటేశ్వర స్వామి ధర్మకర్త గోవిందరాజు కలిశారు. హైదరాబాద్ కమిషనర్ కార్యాలయంలో అయన ను కలిసి శివుని ప్రతిమను బహుకటించి శాలువాను కప్పి సన్మానం చేశారు. ఈసందర్భంగా ఆలయ అభివృద్ధి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం తదితర విషయాలను సజ్జనార్ గోవిందరాజు లుని అడిగి తెలుసుకొన్నారు.

## డిఎస్పీ ఆఫీస్ ముందు దంపతుల ఆందోళన

**అనంతపురం రూరల్, అక్టోబర్ 12 :**
నగరంలోని డిఎస్పీ ఆఫీస్ ముందు కళ్యాణదుర్గానికి చెందిన దంపతులు ఆందోళనకు దిగారు. తమకు రావలసిన 18 లక్షల రూపాయలను తమకు మోసం చేశారని తమకు న్యాయం జరగకపోతే ఇక్కడే ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. కళ్యాణదుర్గంలో తమకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రెండో పట్టణ పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కి తరలించారు.

# పుట్టపర్తిలో అత్యాధునిక సాంకేతిక భద్రత

**నేరాల నియంత్రణకు పక్కా ప్రణాళిక..**
**వీఐపీ, వీవీఐపీలకు భారీ భద్రత..**
**సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సౌజన్యంతో**
**డే -నైట్ విజన్ డ్రోన్లు ఏర్పాటు..**
**గణేష్ సర్కిల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు భూమి పూజ..**
**జిల్లా ఎస్.పి. సతీష్ కుమార్..**

**పుట్టపర్తి, అక్టోబర్ 12:**
శ్రీసత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పుట్టపర్తిలో భద్రతను కట్టుదిట్టం చేస్తూ 216 కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు, అధునాతన సీసీ కెమెరాలు, డే అండ్ నైట్ విజన్ డ్రోన్లతో భారీ భద్రతా ఏర్పాట్లు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ వెల్లడించారు. శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సహకారంతో రూ. కోటి 39 లక్షలు వ్యయంతో గణేష్ సర్కిల్లో ఆదివారం సిసి కెమెరాల ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డీవో సువర్ణ, డీఎస్పీ విజయ్ కుమార్ హాజరయ్యారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు భూమిపూజ నిర్వహించిన అనంతరం జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ మీడియా తో మాట్లాడుతూ దేశ విదేశాల నుంచి భగవాన్ శ్రీ సత్యసాయి జయంత్యుత్సవాలకు వీఐపీలు, వీవీఐపీలు అధిక సంఖ్యలో విచ్చేస్తారని, దాదాపు 10 లక్షల మంది దాకా భక్తులు వేడుకల్లో పాల్గొనే అవకాశం ఉండడంతో పటిష్టమైన భద్రతాపరమైన ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన తరువాత నవంబర్ 2 నుంచి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. సత్యసాయి శతజయంతి ఉత్సవాలను దిగ్విజయం చేసే విధంగా ప్రముఖులు, భక్తులకు తగిన భద్రత పరమైన ఏర్పాట్లు చేపడతామన్నారు.



గణేష్ సర్కిల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

ప్రస్తుతం ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్(ఎఎన్.పిఆర్) కెమెరాలు 10, స్టాటిక్ కెమెరాలు 169, ఇతర కెమెరాలు 47.. మొత్తం 216 కెమెరాలను పుట్టపర్తి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. పుట్టపర్తికి వచ్చే ప్రతి రూటు, పట్టణానికి చుట్టుపక్కల పది కిలోమీటర్ల లోపు ఈ కెమెరాలను అమర్చడం జరుగుతుందన్నారు. వీటిని కంట్రోల్ రూమ్ కూడా లింక్ చేస్తామన్నారు. ఇలాంటి ఏర్పాటు రాష్ట్రంలో ఎక్కడ కూడా ఉండదని, మొదట పుట్టపర్తిలో ఏర్పాటు జరుగుతుందన్నారు. పోలీసు కంట్రోల్ రూం కూడా అన్ని రకాల ఆధునిక సాంకేతిక సౌకర్యాలతో సిద్ధం చేస్తున్నామన్నారు.
నవంబర్ 25 వరకు ఈ సీసీ కెమెరాలు, డ్రోన్లు, 24/7 గంటలు పని చేసేలా నిరంతరం సిబ్బంది పర్యవేక్షిస్తారన్నారు. మున్ముందు కూడా వీటిని ఉపయోగిస్తామన్నారు. భద్రతాపరంగా ఏ చిన్న తప్పిదం కూడా జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. శాంతి భద్రతల పరిరక్షించడంలో డ్రోన్లు సైతం తీసుకొస్తున్నామని, వీటిలో 2 నైట్ విజన్ డ్రోన్లను కూడా వినియోగిస్తున్నట్లు తెలిపారు. వీటిని రాష్ట్రంలో ఏ జిల్లాలో కూడా వినియోగించలేదని ఇది ఒక మైలురాయిగా నిలుస్తుంది అన్నారు. ఈ డ్రోన్లు కోసం దాదాపు రూ. 5 లక్షల వెచ్చించి శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ వారు ఇవ్వడం జరిగిందన్నారు. వీటి సహాయంతో ప్రముఖులు, భక్తులతో పాటు, పట్టణ ప్రజల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. సాంకేతిక నిఘా విభాగాన్ని పటిష్టం చేసేందుకు సహకరించిన శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్, శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ గారికి ఎస్పీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.
ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ నవంబర్ నెలలో జరిగే సత్యసాయి శతజయంతి ఉత్సవాలకు దేశ విదేశీ భక్తులతో పాటు ప్రధాని, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు గవర్నర్లు , విఐపిలు రానున్న నేపథ్యంలో భద్రత దృష్ట్యా సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. పుట్టపర్తి ప్రశాంతతను భద్రతను కాపాడేందుకు ఈ కెమెరాలు చాలా ఉపయోగపడతాయని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, ట్రస్ట్ సభ్యులు , పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, సిఐలు శివాంజనేయులు, గోపీనాథ్ రెడ్డి, ఎస్సై లింగన్న పాల్గొన్నారు.



జిల్లా ఎస్పీని సత్కరిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



గణేష్ సర్కిల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న రత్నాకర్ రాజు, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

# సౌరశక్తితో ఎన్నో ఉపయోగాలు

సౌరశక్తిలో ఉన్న ఉపయోగాలు, వాటి వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ఇప్పటికే శాస్త్రవేత్తలు గ్రహించిన విషయం తెల్సిందే. సౌర శక్తితో ఎన్నో పనులు సాధిస్తున్నారు.దాంతో వంట కూడా చేసుకోవచ్చని సోలార్ హీటర్లు తయారు చేస్తున్నారు.ఎంతో కాలం క్రితమే మన పూర్వులు ఈ విషయం గ్రహించారు. అందుకే సూర్యుడిని దేవుడుగా భావించి పూజలు రథసప్తమి నాడు సూర్య జయంతి ఉత్సవాలు జరుపుకున్నారు. వేదాల్లో వున్న సూర్య బీజాక్షరాలు చదివితే సౌరశక్తి లభిస్తుందని మన ఋషులు బోధించారు. 1945లో బెంగాల్‌కు చెందిన ఎంకె ఘోష్ సూర్య రశ్మితో పనిచేసే పరికరం రూపొందించాడు.
సౌరశక్తి వినియోగ ప్రస్తావన 500 ఏళ్ళ క్రితమే మన తెలుగు కవి శ్రీనాథుడు తన కాశీఖండం కావ్యంలో చేశారు. భారతీయుల మేధా సంపత్తి విశేషమని అనేక సంత్సరాల పూర్వమే ఋజువైంది. ఇది శ్రీనాథుడు రచించిన కాశీఖండ కావ్యంలో ఉంది. దివోదాసుడనే రాజు కాశీ పట్టణాన్ని పాలించేవాడు. అతడు సూర్య వంశజుడు, ధర్మాత్ముడు. ఈయనకు



సోలార్ విద్యుత్ తయారీ కేంద్రం

రిపుంజయుడు అనే పేరు కూడావుంది. ఒక సమయంలో దేవతలు ఆగ్రహించటం వలన కాశీ పట్టణంలో అగ్ని జ్వలించ లేదు. ఆ సమయంలో ఆయన సూర్య కిరణాల సాయంతో వుడికిన పదార్థాలు తినేవాడు. అంబుజ బాంధవాన్వయ నృపాగ్రణి బోనము నేడు సూర్య పాకంబున నాయితనంబయిన కబ్జము భోజన శాలలోన బల్యం బిదినారు పంకజదళాక్షులు రెండవ ఝాము ఘంట ప్రేయంబడి
నారగింప సమయంబని చెచ్చెర విన్నవించినన్,
వేల్పు లొనరించినట్టి దుర్వృత్తి యగుట
నెరిగి యింతియోకాక యొండేమి యనుచు
నారగించె దివోదాసుదారక కిరణ
తాప పక్వంబులగు పదార్థంబు లెలమి
అర్థము: పరిచారికలు వచ్చి సూర్యవంశ ప్రభువుల్లో గొప్పవాడా రిపుంజయ మహా రాజా ఈ రోజు భోజనం సూర్య కిరణాల వేడితో తయారయింది. భోజనశాలలో పద్మ దళాలవంటి కన్నులు గల భామినులు పళ్ళెంలో పెట్టినారు రెండో ఝాము ఘంట మ్రోగింది. త్వరగా తినడానికి రండి అని పిలుస్తారు. అప్పుడు రిపుంజయుడు (దివోదాసు) దేవతలు అగ్నిని నిరోధించడం కంటే యింకేమి చేయగలరు అంటూ సూర్య కిరణాల వేడిమితో తయారైన పదార్థాలు తిన్నాడట. ఆధునిక శాస్త్ర పరిజ్ఞానం ఆవిష్కరించిన ఇలాంటి విషయాలేన్నింటి కో మన సాహిత్యం లో తార్కాణాలున్నాయి. పరిశోధించాలనే ఉత్సుకత ఉన్నవారికి పెన్నిధి మన తెలుగు సాహిత్యం.
"కాశీఖండ మయః పిండం నైషధం విద్వదౌషధం కాశీఖండము అను శ్రీనాథుడు రచించిన కావ్యం



సోలార్ విద్యుత్ తయారీ ఫలకాలు

యినుపముద్దవలె గట్టిగా వుంటుంది.(అంటే అంత త్వరగా అర్థం కాదు అని) ఇంక నైషధం విద్వాంసులకు ఔషధం వంటిది.
సూర్యశక్తి గురించి ఈ వ్యాసంలో మూడు విశేషాలు బాగా కనిపిస్తున్నాయి:
శాస్త్రీయ దృక్పథం ఆధునిక శాస్త్రవేత్తలు సౌర శక్తి ఆధారంగా సోలార్ హీటర్లు, కుక్కర్లు వంటివి రూపొందించడం.
పురాతన భారతీయ దృక్పథం మన పూర్వులు సూర్యుని దైవంగా పూజించడం, సూర్యబీజాక్షరాల జపం ద్వారా శక్తి లభిస్తుందని ఋషులు బోధించడం.
సాహిత్య ప్రస్తావన 500 ఏళ్ళ క్రితమే శ్రీనాథుడు కాశీఖండం లోనే "సూర్య కిరణాల వేడితో వంట" అనే ఆలోచనను చెప్పడం. దివోదాసుడు (రిపుంజయుడు) దేవతలు అగ్ని నిరోధించినప్పుడు సూర్యరశ్ములతో వుడికిన పదార్థాలను తిన్నాడనే విశేషం. అంటే, నేటి సౌర శక్తి వంట అనే భావనను మన తెలుగు సాహిత్యం లోనే శతాబ్దాల క్రితమే ప్రతిఫలింప జేసినట్టు స్పష్టమవుతోంది. కాశీఖండ మయః పిండం నైషధం విద్వదౌషధం అనే వ్యాఖ్య కూడా శ్రీనాథుడి సాహిత్యం యొక్క లోతును తెలియజేస్తుంది. అది సులభంగా అర్థమయ్యేది కాదు, కానీ చదివినవారికి జ్ఞానాన్ని పెంచే ఔషధం లాంటిది. అంటే మన పురాతన సాహిత్యం శాస్త్రవేత్తల ముందుచూపు, తాత్విక దృష్టి, కవిత్వపు అందం అన్నింటికీ కలయిక అని చెప్పవచ్చు.

**రాజేష్,**
**సీనియర్ జర్నలిస్టు**
**ఆగళి, శ్రీసత్యసాయి జిల్లా.**



సోలార్ విద్యుత్‌లో నీరు తోడుతున్న దృశ్యం



పూర్వ విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

# బడితో ముడిపడిన బాల్యం, గురువుల ఆశీస్సులు

**పునాది బంధానికి పదిహేనేళ్ల పలకరింపు..**
**పూర్వ విద్యార్థుల భావోద్వేగ సమ్మేళనం..**

**బత్తలపల్లి, అక్టోబర్ 12:**
ప్రాథమిక విద్య అంటే కేవలం అక్షర జ్ఞానం మాత్రమే కాదు, అది మన బాల్యం, మన జీవితానికి పునాది. ఆ పునాదిని అందించిన బడిని, గురువులను మర్చిపోవడం అసాధ్యమని బత్తలపల్లి కేంద్ర పరిధిలోని ప్రభుత్వ ఎలిమెంటరీ స్కూల్ పూర్వ విద్యార్థులు మరొక్కసారి చాటుకున్నారు. దాదాపు పదిహేనేళ్ల తర్వాత, 2008-09 విద్యా సంవత్సరంలో 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల బ్యాచ్, తమ విలువైన గురు శిష్య సంబంధాన్ని, బాల్యాన్ని మళ్లీ జీవించేందుకు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. గురువులే దైవాలుగా భావించిన విద్యార్థులు, తమ గురువులందరినీ పూలమాలలు, శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించి, వారి ఆశీస్సులు పొందారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, గురువుల పట్ల ఉన్న అమితమైన గౌరవాన్ని ప్రదర్శించారు. ప్రాథమిక పాఠశాల నాటి అల్లరి పనులు, ప్రతి విద్యార్థి తమ బాల్యాన్ని గుర్తు చేసుకుంటూ నవ్వులు, కన్నీళ్లతో కూడిన అనుభూతిని పంచుకున్నారు.
ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మళ్లీ ఇలా కలుసుకోవడం కేవలం స్నేహితులను కలుసుకోవడం మాత్రమే కాదని, తమ బాల్యాన్ని, ప్రాథమిక విద్యలో పెంపొందిన విలువైన గురు శిష్య సంబంధాన్ని మళ్లీ జీవించడం వంటిదని తెలిపారు. గురువులు మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతే మాకు సంతోషమని ఈ సన్మానాల కంటే విద్యార్థుల ఉన్నతే మాకు గొప్ప ఆనందాన్ని ఇస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు

**ప్రభుత్వ కార్యాలయాల నుండి సమాచారం పొందే అధికారం సామాన్యుడికి దక్కింది..**
**ఆర్టీఐ చైతన్య వేదిక..**

**బత్తలపల్లి, అక్టోబర్ 12:**
ప్రభుత్వ కార్యాలయాలు,సంస్థల నుంచి అవసరమైన సమాచారాన్ని అడిగి తెలుసుకునే అధికారమే సమాచార హక్కు చట్టం అని మండల ఆర్టీఐ చైతన్య వేదిక మండల ఉపాధ్యక్షులు మాతంగి కాటమయ్య అన్నారు. బత్తలపల్లి కేంద్ర పరిధిలోని అంబేద్కర్ కాలనీలో సమాచార హక్కు చట్టం పై మండల ఆర్టీఐ చైతన్య వేదిక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రజలకు చట్టం ప్రాముఖ్యత, దాని ద్వారా సమాచారం పొందే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా మండల ఆర్టీఐ చైతన్య వేదిక సంస్థ మండల ఉపాధ్యక్షుడు మాతంగి కాటమయ్య, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు మాతంగి హరి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి అవసరమైన సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు చట్టం అని తెలిపారు. సామాన్యుడు ఏ ఆఫీసుకు వెళ్లినా తమ పని చేయించుకోవడం, సమాచారాన్ని రాబట్టుకోవడం కష్టంగా ఉన్న నేపథ్యంలో, భారత ప్రభుత్వం అక్టోబర్ 12, 2005 తేదీన ఈ చట్టాన్ని దేశమంతటా అమలులోకి తీసుకువచ్చిందని గుర్తు చేశారు.
సమాచార హక్కు చట్టం ద్వారా ప్రతి పౌరుడు తమకు కావాల్సిన సమాచారాన్ని సులభంగా పొందవచ్చని, పారదర్శకతను పెంచవచ్చని వారు నొక్కి చెప్పారు.
ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాలనీ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ అవగాహన సదస్సులో అక్కిం కార్తీక్, బండారు అనిల్, మాతంగి విజయ్ కుమార్, అక్కిం.నంద, మాతంగి చంద్రశేఖర్, అక్కిం గిరీష్ కుమార్, మీనుగ అజయ్, మాతంగి.ఫణి కుమార్, అక్కిం.నిరంజన్, మాతంగి హేమంత్ కుమార్, మాతంగి రామాంజనేయులు, అక్కిం నారాయణ తదితరులు పాల్గొన్నారు.



సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కలిగిస్తున్న సభ్యులు

# నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక


**శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ..**



**పుట్టపర్తి, అక్టోబరు 12:**
శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. లి అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా meekosam.ap.gov.inలో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చున్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. కలెక్టరేట్లో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# నేడు మడకశిర ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా

**జడ్పీటీసీ అనంతరాజు..**
**మండల పార్టీ కన్వీనర్ నరసింహారెడ్డి .**





**రోళ్ల, అక్టోబర్ 12 :**
మడకశిర ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ముందు సోమవారం ఉదయం 9 గంటలకు వైకాపా ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని జడ్పీటీసీ అనంతరాజు, మండల పార్టీ కన్వీనర్ నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో కల్తీ మద్యం తయారీ ద్వారా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కూటమి సర్కార్‌పై నిరసనగళం ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రోళ్ళ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఎంపీపీ జెడ్పిటిసి ఎంపీటీసీలు సర్పంచులు పాలకవర్గం సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు మండల కమిటీ సభ్యులు అనుబంద కమిటీ సభ్యులు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

# మంత్రాలయం నియోజకవర్గానికి అత్యధిక ఉపాధ్యాయ పోస్టులు

### టీడీపీ ఇన్‌చార్జ్ రాఘవేంద్రరెడ్డి ..



**పెద్దకడబూరు (మంత్రాలయం), అక్టోబర్ 12 :** 2025 మెగా డీఎస్సీ ద్వారా మంత్రాలయం నియోజకవర్గానికి అత్యధికంగా 727 ఉపాధ్యాయ పోస్టులను కేటాయించడం హర్షనీయమని మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్రరెడ్డి ఆదివారం స్పష్టం చేశారు. ఇందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని మంత్రాలయం మండలానికి 121, కోసిగి మండలానికి 256, కౌతాళం మండలానికి 257, పెద్దకడబూరు మండలానికి 92 మంది చొప్పున ఉపాధ్యాయులను కేటాయించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అక్షరాస్యతలో అట్టడుగు స్థానంలో ఉన్న కోసిగి మండలానికి 256 మంది కొత్త ఉపాధ్యాయులను కేటాయించిన కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రాలయం నియోజకవర్గానికి వస్తున్న 727 మంది కొత్త ఉపాధ్యాయులు విధులలో చేరి అక్షరాస్యతలో మంత్రాలయం నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని రాఘవేంద్రరెడ్డి ఆకాంక్షించారు.

# కోసిగి మండలానికి 255 మంది కొత్త ఉపాధ్యాయులు

### తెలుగుదేశం మండల అధ్యక్షుడు పల్లెపాడు రామిరెడ్డి..

**కోసిగి, అక్టోబర్ 12 :**
దేశంలోనే అక్షరాస్యతలో అత్యంత వెనుకబడిన కోసిగి మండలానికి కూటమి ప్రభుత్వం 255 మంది కొత్త ఉపాధ్యాయులను కేటాయించడం హర్శించదగ్గ విషయమని కోసిగి మండలం తెలుగుదేశం



మండల అధ్యక్షుడు పల్లెపాడు రామిరెడ్డి అన్నారు . ఆదివారం నాడు ఆయన మాట్లాడుతూ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి అభ్యర్ధన మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించి మంత్రాలయం నియోజకవర్గం కు నాలుగు మండలాలకు కలసి 727 మంది కొత్త ఉపాధ్యాయులను కేటాయించడం హర్శించదగ్గ విషయమన్నారు. ఇది కూటమి ప్రభుత్వం విజయమని చెప్పవచున్నారు. కోసిగి మండలంలో 33 ప్రాథమిక పాఠశాలలకు 158 మందిని, 15 హైస్కూళ్ల కు 97 మంది కొత్త ఉపాధ్యాయులను కేటాయించడం జిల్లా చరిత్రలో కొత్త అధ్యయమని అన్నారు..కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులతో కోసిగి మండలంతో పాటు, మంత్రాలయం నియోజకవర్గం అక్షరాస్యత లో ఎంతో ముందుకు వెల్లుతుందన్నారు. ఇంత మంది ఉపాధ్యాయులను కేటాయించడానికి కృషి చేసిన ఇంచార్జి రాఘవేంద్రరెడ్డి, ఆయన సోదరుడు రామకృష్ణ రెడ్డికి రామిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# పద్మశాలీలు ఆర్థికంగా బలోపేతం కావాలి

### పద్మశాలి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఆంజనేయులు..

**కోసిగి, అక్టోబర్ 12 :**
పద్మశాలి కులబాంధవులు అన్ని రంగాలలో రాణించి ఆర్థికంగా ఎదగాలని పద్మశాలి సంక్షేమ సంఘం కోసిగి మండలం అధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. ఆదివారం నాడు స్థానిక శ్రీ మార్కండేయ కళ్యాణమండపంలో మండల స్థాయి పద్మశాలి సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి కుల బాంధవుల ఆరాధ్యదైవం అయినా శ్రీ మార్కండేయ స్వామిని ప్రతి సోమవారం దర్శించుకుని పూజలు చేస్తే ఆ కుటుంబంలో అంతా మంచే జరుగుతుందని ఆయన అన్నారు. ఆలయ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగాఉండి సహకరించాలని కోరారు .ఆలయ ఆర్థిక లావాదేవీలు చర్చించి ఆలయ అభివృద్ధికి చేసే విధంగా ప్రణాళిక రూపొందించడం జరిగింది. పద్మశాలి కుల బాంధవులకు దేవాలయానికి సంబంధించిన నగదును రుణాలుగా ఇవ్వడం జరుగుతుందని , దీంతో వారు ఆర్థిక ఎదుగుదలకు కృషి చేయడం జరుగుతుందని వారన్నారు ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి జేరు బండి నరసింహులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సంఘం అధ్యక్షుడు నరసింహులు

# ఐదుకల్లు సదాశివన్ వర్ధంతి

**అనంతపురం రూరల్, అక్టోబర్ 12 :**
నగరంలో ఐదుకల్లు సదాశివన్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. సిపిఐ అనంతపురం జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున, ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కావలి కోట్రెష్ మాట్లాడుతూ జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో అనితర సాధ్యమైన కృషిచేసిన గొప్ప యోధుడు కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్. స్వాతంత్ర సమరయోధుడు గాను. హరిజనోద్యమ నాయకుడు గాను. కమ్యూనిస్టుగాను సదాశివన్ గారి సేవలు ఉమ్మడి జిల్లాలో ప్రజలు ఉన్నంతకాలం నిలిచిపోతాయన్నారు. 1912 డిసెంబర్ 29వ తేదీన అప్పటి ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలోని బళ్లారి జిల్లాలో ఉన్న రాయదుర్గంలో చెన్నప్ప. సన్నమ్మ దంపతులకు జన్మించారు. చిన్న వయసులోనే జాతీయ ఉద్యమానికి అంకితమయ్యారన్నారు. ఈ క్రమంలో కఠోరమైన జైలు శిక్షను అతి చిన్న వయసులోనే అనుభవించారు. కిరాణా దుకాణంలో గుమస్తాగా పని చేస్తూ జాతీయ ఉద్యమానికి స్ఫూర్తి కలగజేయడం ఆ మహా వ్యక్తికే సాధ్యమైందన్నారు.. హరిజనులను అంటరానివారిగా సమాజానికి దూరంగా ఉచ్చుతున్న వ్యవస్థపై తిరగబడడమే కాక వారి పిల్లల భవిష్యత్తు కోసం ఎర్రమల కొండప్ప తో కలిసి అనంతపురం నగరం సాయి నగర్ లో హరిజన హాస్టల్ స్థాపించి రైతులు దగ్గరకు వెళ్లి ధాన్యం సేకరించారు. అగ్రకుల శక్తుల ప్రాధాన్యాన్ని తగ్గించకుండా దళిత. బడుగు వర్గాల సమాజ అభివృద్ధిలో బాగస్వాములను చేయడం సాధ్యం కాదని ఆయన భావించి అనేక ఉద్యమాలు నిర్మించాడు. నేషనల్ కాలేజీలో చదివే రోజుల్లో వర్గ సంఘాలు మాట గట్టిగా వినపడుతుంది. వర్గ సంఘాల్లోకి ఆయా ప్రజల సంఘటిత పరచడం ద్వారా జాతీయ ఉద్యమం బలపడుతుందని. స్వాతంత్రం సంపాదించగలమని అతివాదులంతా వాదిస్తున్నారు. ప్రమాదకరమైన పోకడలంటున్నారు. మితవాదులు నా భావాలు అతివాద రాజకీయాల వైపు మొగ్గ చూపాయి. రైతు యాత్ర నడిపాను రైతు హక్కులకై ఆందోళన చేశారు. నేషనల్ ఫ్రంట్. న్యూ ఏజ్ పత్రికలు. మార్క్సిస్టు గ్రంథాలు చదువే కొద్దీ చిన్ననాటి నుండి ఏ మార్గం కొరకు తహతలాడానో. ఆ మార్గాన్ని వివిధ భాషలు. పాండిత్యము. సత్యాగ్రహము. జైల్లో స్కూలు ఇవి ఏవి సరిగా చూపించని మార్గాన్ని మార్క్స్ చూపించింది. అని తొలి రోజుల్లోనే తాను కమ్యూనిస్టు పార్టీ వైపు నడిచిన విధానాన్ని సదాశివన్ గారు చెప్పుకున్నారు. పాముదుర్తి రెడ్లు. కౌకుంట్ల కేసన్న. దొరిగిల్లు. కొనకొండ్ల గోవిందప్పలకు వ్యతిరేకంగా పోరాటాలు చేపట్టారు. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య నేతృత్వంలో 1942లొ ఏర్పడిన జిల్లా కమ్యూనిస్టు పార్టీ మొదటిశాఖలో సభ్యుడిగా చేరారన్నారు.




# ఘనంగా దేశాయ్ కృష్ణ మూడవ వర్ధంతి

**కౌతాళం, అక్టోబర్, 12:**
మండలం కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నేత దేశాయ్ కృష్ణ 3వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కౌతాళం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఆఫీసులో దేశాయ్ ప్రహ్లాద ఆచారి ఆధ్వర్యంలో దేశాయ్ కృష్ణ ఫోటోకు



దేశాయ్ కృష్ణ వర్ధంతిలో పాల్గొన్న వడ్డె రామ్, చక్కెర తిక్కయ్య



శ్రీ దేశాయ్ కృష్ణ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సర్పంచ్ పాల్ దినకర్

పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన ఆత్మకు శాంతికలగాలని మౌనవ్రతం చేశారు. ఈ కార్యక్రమంలో కౌతాళం సర్పంచ్ పాల్ దినకర్, వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి, వైస్ సర్పంచ్ సక్రి తిక్కయ్య, వడ్డె రాము, కౌతాళం మాజీ సర్పంచ్ అవతారం, సుగురప్ప ధని, పూజారి లింగ, కెంపు భాష, సమద్, షేక్ హుస్సేన్, మహేంద్ర మమ్మద్ సక్రి శ్రీరామ, లింగారెడ్డి, పావడి బసవ, మధిరి ఎంపీటీసీ ముఖన్న, నారాయణ, ఎన్టీఆర్ నగర్ బాష, బెస్త రాగప్ప , డ్రైవర్ ప్రహ్లాద, రామకృష్ణ , సిద్ధా, మరియు సోషల్ మీడియా కన్వీనర్ ఖాదర్ లింగ, అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



దేశాయ్ కృష్ణ వర్ధంతిలో పాల్గొన్న పార్టీ నాయకులు.



చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న వైయస్సార్ పార్టీ నాయకులు.

# గద్వాల సోమన్న "మిఠాయి పొట్లం" పుస్తకావిష్కరణ

**పెద్దకడబూరు, అక్టోబర్ 12 :**
నందవరం మండల పరిధిలోని నాగలదిన్నె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహితీవేత్త, బాలబంధు గద్వాల సోమన్న రచించిన 80వ పుస్తకం "మిఠాయి పొట్లం" పుస్తకావిష్కరణ ఆదివారం హైదరాబాద్ లోని శారదా కల్చరల్ లైవ్ స్టూడియో హాల్ లో ఘనంగా జరిగింది. సంగీత, సాహిత్య, సాంస్కృతిక సమన్వయ సంస్థ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి, గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రి, గుర్రం జాషువా మరియు



మిఠాయి పొట్లం - పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖులు



మిఠాయి పొట్లం - పుస్తకాన్ని పరిచయం చేస్తున్న గద్వాల సోమన్న

సాలూరి రాజేశ్వరరావు సంస్మరణ సభలో జాతీయ కవి సమ్మేళనం పురస్కరించుకొని పద్మశ్రీ డా. కొలకలూరి ఇనాక్, సాలూరి వాసురావు, కళాపోషకులు ఏఎల్. కృష్ణారెడ్డి డా. వీడీ రాజగోపాల్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనతికాలంలోనే 80 పుస్తకాలను రచించి తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్న కవి గద్వాల సోమన్నను ప్రముఖులు ఘనంగా సన్మానించారు.

# ప్రధాని శ్రీశైలం పర్యటన బందోబస్తు పరిశీలన

### జిల్లా ఎస్పీ సునీల్ షరాన్ ..

**శ్రీశైలం, అక్టోబర్ 12:**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 16వ తేదీ శ్రీశైలం వస్తున్న సందర్భంగా శ్రీశైలం పరిసర ప్రాంతాలు నల్లమల అడవీ ప్రాంతాలలో గ్రేహౌండ్స్ సాయుధ బలగాలలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ సునీల్ షరాన్ అన్నారు. ప్రధాని పర్యటన సందర్భంగా ఎలాంటి



శ్రీశైలంలో నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షరాన్



శ్రీశైలంలో బందోబస్తు ఏర్పాట్లను పరిశీలిస్తున్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షరాన్

అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ సునీల్ షరాన్ తెలిపారు. ప్రధాని పర్యటించే ప్రదేశాలు, హెలిపాడ్ రోడ్డు మార్గం, భ్రమరాంబ గెస్ట్ హౌస్, గుడి పరిసర ప్రదేశాలు, సేఫ్ హౌస్ మొదలగు ప్రాంతాలలో పర్యటించి భద్రత ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు.





శ్రీశైలంలో నరేంద్ర మోదీ పర్యటన బందోబస్తు ఏర్పాట్లను పరిశీలిస్తున్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షరాన్




# ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**అమరావతి, అక్టోబర్ 12 :**
ఉద్యోగ సంఘాల జేఏసీకి ఏపి ప్రభుత్వ నాల్గోవ తరగతి ఉద్యోగుల ఎంప్లాయిస్ అసోషియేషన్ చాలా కీలమైనదనీ, అలాంటి క్లాస్ 4 ఎంప్లాయిస్ అసోషియేషన్ ఏపిజేఏసి అమరావతి లో భాగస్వామ్యం గా ఉన్నదని, నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి ఏపి జేఏసి అమరావతి అండగా ఉంటుందని ఏపి జేఏసి అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. ఆదివారం గుంటూరు లో జరిగిన ఏపి క్లాస్ 4 ఉద్యోగుల అసోషియేషన్ రాష్ట్ర కార్యవర్గసమావేశం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యస్.మల్లేశ్వరరావు అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శితోట శ్రీ చెన్నప్ప ఆద్వర్యంలో జరిగింది. ఈసమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేడు ఉద్యోగులంతా కోరుకున్న కోరుకున్న కూటమి ప్రభుత్వం అధికారం లోకివచ్చింది గాని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్నికల ముందు ఇచ్చిన హామిలను ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచినా




సరే ఇచ్చిన హామీలు నేటికి అమలు చేయని కారణంగా ఉద్యోగులంతా నిరుత్సాహంగా ఉన్నారన్నారు.

రిటైర్ అయిన ఉద్యోగుల గ్రాడ్యూటీ, లీవ్ ఎన్ క్యాష్ మెంటు డబ్బులు బకాయిలు తీసుకోకుండానే చనిపోతుండడం చాలా బాదాకరంగా ఉందని, ఆవేదన వ్యక్తం చేసారు. అలాగే చనిపోయిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు చెల్లించాల్సిన బకాయిలు కూడా చెల్లించడింలేదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామిలలో ప్రధానంగా ఐఆర్ ప్రకటించి, తక్షణమే 12 వ పీఆర్సీ కమీషనర్ ను నియమించాలనీ, గత రెండు సంవత్సరాలుగా రావాల్సిన నాలుగు డి ఏ లు విడుదల చేయాలని, అలాగే ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లింపుల విషయంలో ప్రభుత్వం ఒక రోడ్ మ్యాప్ ప్రకటించాలని, ఇ.హెచ్.యస్ ద్వారా క్యాష్ లెస్ ట్రీట్ మెంటు ఇప్పిస్తారని ప్రతి పండగకు ఉద్యోగులు గత సంవత్సరం కాలంగాఎదురుచూస్తున్నారే గాని ప్రభుత్వం నుండి ఒక్కరూపాయి కూడా రాకపోవడంతో ఉద్యోగులలో ఉన్న ఆందోళణలను, బాధను దృష్టా పెట్టుకొని తదుపరి నిర్వహించబోయే ఏపి జేఏసి అమరావతి రాష్ట్రకార్యవర్గంలో ఒక నిర్ణయం తీసుకొని భవిష్యత్ కార్యక్రమాలను ప్రకటిస్తామని బొప్పరాజు తెలియజేసారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.మల్లేశ్వర రావు మాట్లాడుతూ ఇప్పటికీ రాష్ట్రంలో 13 జిల్లాలు ం 1 అదనపు యూనిట్ మొత్తం 14 జిల్లా యూనిట్లకు జిల్లా కార్యవర్గాలు ఉన్నాయని, రానున్న రెండు మాసాల్లో కొత్తగా ఏర్పడ్డ 13 జిల్లాల్లో కూడా జిల్లా కార్యవర్గాలు ఏర్పాటు చేసుకుని, ఉద్యోగుల దీర్ఘ కాలిక సమస్యల పరిష్కారానికి ఏపీ జేఏసీ అమరావతి రాబోయే రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఎటువంటి కార్యాచరణ చేపట్టినా రాష్ట్ర క్లాస్ %అజ% అసోసియేషన్ సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈసమావేశంలో ఏపిజేఏసి అమరావతి స్టేట్ సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోదరరావు, స్టేట్ ఉమెన్ కమిటి చైర్ పర్సన్ శ్రీమతి పారే లక్ష్మి, సిటీ జేఏసి ప్రధానకార్యదర్శి మందపాటి శంకరరావు, ఏపి ప్రభుత్వ డ్రైవర్సు అసోషియేషన్ యన్టీఆర్ జిల్లా ప్రధానకార్యదర్శి డి.వెంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా రెవిన్యూ సర్వీసెస్ జిల్లా అధ్యక్షులు పి.ఏ.కిరణ్ కుమార్ తోపాటు ఏపి క్లాష్ 4 ఎంప్లాయిస్ అసోషియేషన్ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి 13 జిల్లాల జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు.



# ప్రభుత్వానికి అమరావతి రైతుల అల్టిమేటం

**అమరావతి, అక్టోబర్ 12 :**
అమరావతి రైతులు తొలిసారి ఘాటుగా స్పందించారు. ప్రభుత్వానికి బహిరంగంగా డిమాండ్లు ఇచ్చారు. ఇప్పటివరకు అత్యంత జాగ్రత్తగా వ్యవహారించాము అని కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదనీ ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య విధానంపై ఆదివారం గుంటూరులో జరిగిన అమరావతి రైతు జెఎసి సమావేశంలో పది రోజుల్లో ప్రభుత్వం స్పందించక పోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

నూతన ప్రభుత్వం వచ్చి దాదాపు 15 నెలలు అయినప్పటికీ అనేక సమస్యలు అనగా రైతులకు సంబంధించి పరిష్కరించబడలేదన్నారు. అనేకసార్లు సిఆర్‌డిఏ అధికారులు మరియు గౌరవ మున్సిపల్‌శాఖ మంత్రి వర్యులకు వినతిపత్రములు మరియు, గ్రీవెన్స్ సదస్సులలోనూ, వారి దృష్టికి తీసుకువచ్చినా నేటి వరకూ పరిష్కారం కాలేదన్నారు.

.అసైన్డ్ రైతుల సమస్య, కౌలు చెల్లింపు క్రమబద్దీకరణ, రోడ్డుపోటు ప్లాట్ల సమస్య, మరియు, ప్లాట్ల కేటాయింపు సమస్య, గ్రామ కంఠాల సమస్య, మరియు అసంబద్ధమైన ఎఫ్ఎస్ఐ విధానం, మరియు ఇతర సమస్యల పట్ల అధికారుల మరియు ప్రభుత్వ అలసత్వ ధోరణి, మరియు క్రిందిస్థాయి అధికారుల అవినీతి చర్యలపై నిర్లక్ష్య ధోరణి పట్ల రైతులు, రైతు కూలీలు ఆందోళన చెందుతున్నారన్నారు.

నూతన ప్రభుత్వం అమరావతి అభివృద్ధి కార్యక్రమములలో లోపించిన రైతుల భాగస్వామ్యము, మరియు స్వయం ఉపాధి రూపకల్పనలో వైఫల్యం వల్ల రైతులు, రైతు కూలీలు ద్వితీయ శ్రేణి పౌరులుగా పరిగణించబడుతున్నారన్నారు.

అమరావతి ఉద్యమంలో ముందుండి పోరాడిన అమరావతి ఐక్య కార్యాచరణ సమితి(జెఏసి)పై తీవ్ర ఒత్తిడి వస్తున్నందువల్ల ఆదివారం గుంటూరులో జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం జరిపి ఈ దిగువ తీర్మానములు ఏకగ్రీవంగా ఆమోదించారు.



అధ్వాన్నంగా ఉన్న వరికుంట రోడ్డు

# వరికుంట రోడ్డు పనులు పూర్తి చేయాలి

**అట్లూరు, అక్టోబర్ 12 :**
మండల పరిధిలోని తంబల గొంది, బిబి సాహెబ్ పేట, కొండూరు, వరికుంట గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పనులు సంవత్సరాల తరబడి ఆగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారికి కంకర వేసిన దశలోనే పనులు ఆగిపోయాయి. వర్షాలు కురిసినప్పుడల్లా రోడ్డు మురుగుతో నిండిపోగా, ఎండలో దుమ్ముతో ప్రయాణం నరకయాతన గా మారుతోంది.పని మొదలుపెట్టి ఆగిపోయి సంవత్సరాలు గడిచాయి. కాంట్రాక్టర్లు వచ్చి కంకర వేసి వెళ్లిపోయారు. తారు వేయకపోవడంతో రహదారి పాడైపోయింది. వాహనాలు నడపడం కష్టమైపోతోందని అక్కడి ప్రజలు అంటున్నారు. ప్రజల డబ్బుతో చేపట్టిన అభివృద్ధి పనులు సగం దాకా చేపట్టి వదిలేయడం బాధాకరమని వారు మండిపడ్డారు. ఈ రహదారిని ఆధారంగా పలు గ్రామాలకు రాకపోకలు సాగుతుండగా, పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక ప్రజలు అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంపై ఘాటుగా స్పందిస్తూ వెంటనే పనులను పునఃప్రారంభించి, తారు వేయించి రహదారిని పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు..

# రాయచోటిలో యశోద డైగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభం

**రాయచోటి, అక్టోబర్ 12 :**
రాయచోటి పట్టణం చిత్తూరు రోడ్‌లో రాజధాని హొటల్ ఎదురుగా యశోద డైగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభమైంది. ఆదివారం ఉదయం జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "పేదలు అధికంగా ఉన్న ప్రాంతంలో తక్కువ ధరలతో, నాణ్యమైన సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలి" అని యాజమాన్యాన్ని కోరారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం
## మంత్రి మండిపల్లి

**చిన్నమండెం, అక్టోబర్ 12 :**
ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచించారు. ఆదివారం ఉదయం చిన్నమండెం మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో ఆయన ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల వినతిపత్రాలను స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను తక్షణమే ఆదేశించారు. ప్రజల సమస్యలను నేరుగా విని, వెంటనే చర్యలు తీసుకోవడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలతో నిత్యం సన్నిహితంగా ఉండి, ప్రతి సమస్యకు తక్షణ స్పందనతో పరిష్కారం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.

# మాజీ జెడ్పిటిసి నాగసుబ్బారెడ్డికి పరామర్శ
## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి..

**రామాపురం, అక్టోబర్ 12 :**
రామాపురం మండలం, హసనాపురం గ్రామం, ఎర్రంగివాండ్లపల్లెలో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, మాజీ జడ్పిటిసి నాగ సుబ్బారెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం సాయంత్రం వాకి ఇంటి వద్దకు వెళ్లి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ పరామర్శించారు.

# ఉరవకొండ జర్నలిస్ట్ యూనియన్ నూతన కమిటీ

**ఉరవకొండ, అక్టోబర్ 12 :**
ఉరవకొండ జర్నలిస్ట్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారుడుగా తలారి శేఖర్, అధ్యక్షుడుగా బళ్లారి జమీల్ బాషా, ప్రధాన కార్యదర్శిగా బోయ ఎర్రిస్వామి, ఉపాధ్యక్షులుగా నరసింహులు నాయక్, సాల్మన్ రాజు, సహాయ కార్యదర్శులు: రేగాటి భీమప్ప, మీనుగ కార్తిక్, కోశాధికారిగా భోగాల సుధాకర్ఎన్నికయ్యారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం, వృత్తి విలువలను కాపాడడం కోసం నూతన కమిటీ కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. కొత్త కార్యవర్గానికి యూనియన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.



# అభివృద్ధికి నోచుకోని లక్ష్మీపాలెం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం

## జీర్ణోద్ధరణకు ఆలయ కమిటీ నిర్ణయం.. దాతలు సహకరించాలి.. ఆలయ కమిటీ, గ్రామస్తుల వినతి.

**బద్వేల్ అక్టోబర్ 12:**
బద్వేల్ మండలం అనంతరాజపురం (లక్ష్మీ పాలెం)లో గ్రామంలో వెలిసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. నందు ఈరోజు శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ చాటకొండు సత్య సంజీవ కుమార్ ,బద్వేలు పెద్ద చెరువు నీటి సంఘం మాజీ చైర్మన్ ఒంటె పేరయ్య బద్వేలు పెద్ద చెరువు నీటి సంఘం డైరెక్టర్ గానుగపెంట శ్రీనివాసులు ధర్మకర్తలు ఆలయ కమిటీ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ కడప జిల్లాలో పేరు పొందిన దేవస్థానంలలో ఇది మహిమగల పురాతనమైన దేవస్థానం అన్నారు. దాదాపు 600 సంవత్సరాల క్రితం శ్రీకృష్ణదేవరాయులకు సామంత రాజుగా ఉండి సిద్ధపటం కోటను కేంద్రంగా చేసుకొని పాలించిన మట్టి అనంతరాజు నిర్మించారన్నారు. ఇక్కడ స్వామి వారు , అమ్మవారు చూసేందుకు ఎంతో వైభవంగా, ఆహ్లాదకరంగా ఉంటుందని అన్నారు . అయితే కాలక్రమంగా ఈ దేవస్థానం యొక్క రథం, పుష్కరణి(కోనేరు), బృందావనం (పూల తోట) వంటగది, యాగశాల మరియు గోశాల మొదలగు కట్టడాలు శిలావస్థకు చేరుకున్నాయుని అన్నారు. ఇక్కడ సరిమైన ఆర్థిక వనరులు, ఆదాయ వనరులు లేక దేవస్థానం అభివృద్ధి జరగడం లేదన్నారు. ప్రతి సంవత్సరం ఫాల్గుణమాసములో బహుళ ద్వాదశి రోజున రథోత్సవం జరుగును. కానీ రథం శిలావస్థకు చేరుకొని గత నాలుగు సంవత్సరాలుగా తిప్పుటకు వీలు లేని స్థితికి చేరుతుందని వారు తెలిపారు. ఇప్పుడు నూతనంగా ఏర్పడిన కార్యనిర్వాహకవర్గం, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు నూతన రథం నిర్మించుటకు ప్రణాళిక రూపొందించి దాదాపు కోటి 20 లక్షలు రూపాయల అంచనా వ్యయంతో నూతన రథం నిర్మించుటకు నిర్ణయించుకొని పనులు ప్రారంభించామన్నారు. కానీ నిధుల కొరతతో



కరపత్రాలు విడుదల చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

పనులు నిదానంగా సాగుతున్నావని వారు తెలిపారు. ా దేవస్థానంలోని పుష్కరణి, ఉద్యానవనం,వంటశాల యాగశాల గోశాల,కళ్యాణ మండపం ా నూతనంగా నిర్మాణం చేయుటకు ప్రణాళికను రూపొందించామన్నారు. ఇందుకుగాను దాదాపు మొత్తం మూడు కోట్ల రూపాయల అవసరం ఉంటుందని వారు తెలిపారు. భక్తదాలు విరివిగా విరాళములు ఇచ్చి దేవస్థాన అభివృద్ధిలో పాలు పంచుకొని ఆ దేవదేవుని కృపకు పాత్రులగుదురని కోరారు. ఈ కార్యక్రమంలోశ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ చాటకొండు సత్య సంజీవ్ కుమార్, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు కర్ణ మడ కల బినా మాఘం కిషోర్ కుమార్ ,మజ్జారి సుబ్బరాయుడు ఆన గొంది ఓబులేష్, సంపతి వెంకటసుబ్బయ్య, నల్లి నరసింహులు, నాగయ్య , వెంకటసుబ్బయ్య, ఒంటె చిన్న పీరయ్య ,మెంటా ప్రసన్నకుమార్, చెవుల ప్రసాద్, దేవస్థానం మాజీ చైర్మన్ మాఘం శేషయ్య ,చెవుల జయప్రసాద్, నాగయ్య ,చంటి ,విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు కొండపల్లి వెంకట సుభాష్ కుమార్, మాకం సత్యనారాయణ, అనంతరాజుపురం గ్రామ పంచాయతీ నీటి సంఘం మాజీ అధ్యక్షులు ఒంటె శ్రీనివా పేరయ్య ప్రస్తుత నీటి సంఘం డైరెక్టర్ గానుపెంట శ్రీనివాసులు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు లక్ష్మీ పాలెం గ్రామ ప్రజలు హిందూ బంధువులు , ప్రసన్న వెంకటేశ్వర స్వామి స్వామి భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలు

**దువ్వూరు, అక్టోబర్ 12:**
ఆదివారం పాత దువ్వూరు కోదండ రామస్వామి ఆలయంలో విజయదశమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశ్రాంత ఉపాధ్యాయులు సూరే క్రిష్ణయ్య, ముఖ్య వక్తగా చౌదూరు ఈశ్వర్ రెడ్డి, (సమరతాసేవా రాయలసీమ జోనల్) ఉపన్యాసించారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు మండలలోని సంఘ మండలంలో అన్ని పంచాయతీల నుండి సుమారు 140 మంది గణవేశతో, మొత్తం 140 మంది హిందూ బంధువులు కలిశారు. ఈ కార్యక్రమంలో వక్త చౌదూరు ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నేడు సమాజానికి ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తల ప్రాధాన్యత వారి అవసరాన్ని తెలియజేశారు, 1925 నాగపుర్ లో ప్రారంభించారు. 100 సంవత్సరాల ఆర్‌ఎస్‌ఎస్ ప్రస్తానాన్ని తెలియజేస్తూ నాడు పాకిస్తాన్ యుద్ధంలో సహకరించిన ఘనత ఆర్‌ఎస్‌ఎస్ అని ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన సంస్థ ఆర్‌ఎస్‌ఎస్ అని, నాడు భారత దేశ యుద్ధంలోనూ, దివిసీమ విపత్తులోనూ, సేవా కార్యక్రమాలు చేసిన ఘనత ఆర్‌ఎస్‌ఎస్ అని ఆర్‌ఎస్‌ఎస్ అంటే వ్యక్తి నిర్మాణమని, మతతత్వం కాదని రెడీ ఫర్ సెల్ఫ్ సర్వీస్ అని ఆర్‌ఎస్‌ఎస్ అంటే నేటి భారతీయ ధర్మాన్ని నిలిపేందుకు కృషిచేసిన సంస్థ అని తెలియజేశారు. దీనిని కొందరు తప్పుదారులు పట్టిస్తూ తప్పుగా ప్రస్తావిస్తూ బురద చల్లుతున్నారని అన్నారు. వారి ఉనికికి ప్రమాదం ఏర్పడుతుందనే ఉద్దేశంతో ఆర్‌ఎస్‌ఎస్ ను వివిధ రకాలుగా విమర్శిస్తున్నారని దాన్ని తిప్పి కొట్టాల్సిన అవసరం ప్రతి కార్యకర్త తన పని ద్వారా



ఉపన్యాసం ఇస్తున్న వక్తలు

చూపించాలని అయన తెలియజేశారు. ఆర్‌ఎస్‌ఎస్ ఆవిర్భావం వల్ల భారతీయు లందరినీ మంచి కార్యకర్తలను తయారు చేసిందని ఆర్‌ఎస్‌ఎస్ ద్వారా ఈ రోజు సమాజంలో వ్యక్తి నిర్మాణం జరిగిందని ఇటువంటి సంస్థను మన మందరము నడిపించాల్సిన అవసరం ఉందని 40 లక్షల మంది కార్యకర్తలతో ఉన్న ఆర్‌ఎస్‌ఎస్ను కోటి మంది కార్యకర్తలను చూడాలని కోరిక ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన పలువురు సంఘ సేవకులు మరియు హిందూ బంధువులు పాల్గొన్నారు.

# ఉచిత రక్త పరీక్షలకు మంచి స్పందన

**రామకుప్పం, అక్టోబర్ 12:**
ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఉచిత రక్త పరీక్ష శిబిరానికి మంచి స్పందన లభించింది. ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో 70 మందికి మధుమేహం, యువర్ ప్రొఫైల్, కిడ్నీ ప్రొఫైల్, కొలెస్ట్రాల్ ,సి బి సి తదితర వాటికి రక్త సేకరణ చేసి చేశారు. ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు పేద ప్రజలు తరలివచ్చి పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీతాపతి, బద్రి ,ఎస్.కె రవి, అల్లి శీన,గోకుల్ కుమార్, మురళి, చాంద్ బాషా, నిసార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



వైద్య పరీక్షల్లో పాల్గొన్న నేతలు, సిబ్బంది

# గూగుల్ టెక్స్ విశాఖకు రావడం శుభ పరిణామం
## మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు

..



**రామకుప్పం, అక్టోబర్ 12:**
ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ టెక్ సంస్థ విశాఖపట్నం రావడం శుభ పరిణామం మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే విధంగా సీఎం చంద్రబాబు పరిశ్రమలుపై ప్రత్యేక దృష్టి సారించి గూగుల్ సంస్థను విశాఖకు తీసుకొస్తున్నారు. దేశంలోనే అత్యుత్తమమైన 26 పాలసీలను రూపొందించి సంస్థ నిర్మాణానికి వేగవంతంగా పనులు, భూ కేటాయింపు, పవర్ సప్లై ప్రారంభమవుతుందన్నారు. 16 నెలల్లోనే రాష్ట్రానికి 11.20 లక్షల కోట్లు పెట్టబడులను ఆకర్షించడంతో 9.5 లక్షల ఉద్యోగాలు లభించాయన్నారు. గూగుల్ సంస్థ రావడంతో యువతకు మార్గదర్శకాలతో ప్రపంచ స్థాయిలో అవకాశాలు అందుతున్నాయి. నాడు ఐటి రంగానికి హైదరాబాద్ మార్గదర్శగా నిలిచారో.. నేడు ఏడి డిజిటల్ టెక్ రంగానికి మార్గదర్శకంగా ఏపీని మరోసారి ప్రపంచానికి చంద్రబాబు నిలపనున్నారన్నారు.

# చీరాల వాడరేవు బీచ్‌లో విషాదం
## ఐదుగురు విద్యార్థులు గల్లంతు
## గాలింపు చర్యలు ముమ్మరం..

**చీరాల, అక్టోబర్ 12:**
చీరాల మండలం వాడరేవులో విషాదం చోటు చేసుకుంది. ఐదుగురు విద్యార్థులు సముద్ర స్నానం కోసం వాడరేవు బీచ్‌కు వెళ్లి గల్లంతయ్యారు. నీటిలో మునిగి సముద్రంలోకి కొట్టుకుపోయారు. కొద్ది సేపటికి ముగ్గురు విద్యార్థుల మృతదేహాలు ఒడ్డుకు కొట్టుకొచ్చాయి. మరో ఇద్దరు విద్యార్థుల కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. సెలవు రోజులు కావడంతో బీచ్‌లో సరదాగా గడిపేందుకు అమరావతిలోని విట్ యూనివర్సిటీకి చెందిన కొందరు విద్యార్థులు వాడరేవు బీచ్‌కు వెళ్లారు. వారిలో సాకేత్, మణిదీప్, సాత్విక్, సోమేష్, గౌతమ్ అలల తాకిడికి సముద్రంలోకి కొట్టుకుపోయారు. దీంతో ఆ ప్రాంతానికి చెందిన మత్స్యకారులు, గజ ఈతగాళ్లు వారిని కాపాడేందుకు ప్రయత్నించారు. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. గల్లంతైన కాసేపటికి సాకేత్, మణిదీప్, సాత్విక్‌ల మృతదేహాలు ఒడ్డుకు కొట్టుకొచ్చాయి. సోమేష్, గౌతమ్‌ల ఆచూకీ ఇప్పటివరకు లభ్యం కాలేదు. దీంతో ఈ ఇద్దరి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

# కల్తీ మద్యం కట్టడికి "ఏపీ ఎక్సైజ్ సురక్ష" యాప్

## నకిలీ మద్యంపై లోతైన దర్యాప్తు.. ఐదుగురితో సిట్.. ఇప్పటికే షాకింగ్ వాస్తవాలు.. విచారణలో మరిన్ని బయటపడతాయి.. ఆఫ్రికాలో అలవాటు పడ్డారు.. ఆంధ్రాలో అమలు చేస్తున్నారు.. మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**అమరావతి, అక్టోబర్ 12:**
నకిలీ మద్యానికి చెక్ పెట్టేందుకు "ఏపీ ఎక్సైజ్ సురక్ష" యాప్ తెచ్చామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత పాలకులు ఎక్సైజ్ శాఖను సర్వనాశనం చేశారని... ఇప్పుడు దాన్ని గాడిలో పెట్టినా... వారసత్వంగా వచ్చిన సమస్యలను కూడా అధిగమించేందుకు టెక్నాలజీ వినియోగంతో యాప్ రూపొందించినట్టు సీఎం వెల్లడించారు. అలాగే కల్తీ మద్యంపై దర్యాప్తునకు ఐదుగురు అధికారులతో సిట్ ఏర్పాటు చేసినట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆదివారం క్యాంప్ కార్యాలయంలో "ఏపీ ఎక్సైజ్ సురక్ష" యాప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యాప్ పనితీరును వివరించడంతోపాటు కల్తీ మద్యం కట్టడికి తీసుకుంటున్న చర్యలు.. మద్యం విషయంలో కొందరు చేస్తున్న కుట్రలను ముఖ్యమంత్రి వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..."కూటమి ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చిన సమస్యల్లో నకిలీ మద్యం ఒకటి. గత ప్రభుత్వం నకిలీ మద్యాన్ని ఏరులై పారించింది.. వ్యవస్థీకృతం చేసింది. వాణిజ్య పంటలా గత పాలకులు గంజాయిని పండించారు... గంజాయి సరఫరా చేశారు. గత ప్రభుత్వంలోని పెద్దలు... తమ మనుషులకు చెందిన కంపెనీల బ్రాండ్లనే అమ్మారు. బలవంతంగా డిస్టలరీలు హ్యాండోవర్ చేసుకున్నారు.. ఓ నేర సామ్రాజ్యాన్ని సృష్టించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎక్సైజ్ వ్యవస్థను గాడిలో పెట్టాం.. బెస్ట్ పాలసీ తెచ్చాం. గత ప్రభుత్వంలో జరిగిన మద్యం దోపిడీపై సిట్ వేశాం... విచారణ జరగుతోంది. గతంలో పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం మన రాష్ట్రానికి వచ్చేది. గత పాలనలో నాణ్యమైన మద్యం లేకపోవడం... ధరలు విపరీతంగా ఉండడంతో పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం దిగుమతి అయ్యేది. ఇప్పుడు అలాంటివన్నీ కంట్రోల్లో పెట్టాం. అయినా మద్యం విషయంలో ఇంకా కొందరు కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారు. నేరాలు చేయడం... ఎదుటి వారిపై ఆ నేరాల్ని మోపి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు." అని సీఎం అన్నారు.



### *షాకింగ్ వాస్తవాలు తెలుస్తున్నాయి..*
"ములకలచెరువు నకిలీ మద్యం కేసులో ఇప్పటివరకు 23 మంది నిందితులను గుర్తించాం. వీరిలో 16 మందిని అరెస్ట్ చేశారు. ఇబ్రహీంపట్నం కేసులో 12 మంది నిందితులను గుర్తించగా ఏడుగురిని అరెస్టు చేశారు. 4 పీటీ వారెంట్‌లు నమోదు చేశారు. ఈ కేసు మూలాల్లోకి పోతే షాకింగ్ వాస్తవాలు బయటకు వస్తున్నాయి. అరెస్టులతో మరిన్ని నిజాలు బయటకు వస్తాయి. తీగ లాగితే డొంక కదులుతోంది. దీనిపై మరింత విచారణ కోసం ఐదుగురు సభ్యులతో సిట్ వేస్తున్నాం. ములకలచెరువు ఘటన బయట పెట్టిందే మేము. అరెస్టులు చేసింది మేము.. వాస్తవాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వెల్లడిస్తుంది కూడా మేము. సిట్ విచారణలో అన్ని నిజాలు బయటకు వస్తాయి... ఎవరూ తప్పించుకోలేరు. ఆఫ్రికాలో నకిలీ మద్యం తయారు చేయడానికి అలవాటు పడ్డారు... ఇక్కడ అమలు చేయాలని చూస్తున్నారు. ఈ కల్తీ మద్యం వెనుక ఎవ్వరున్నా చర్యలు తీసుకుంటాం...రాజీపడే ప్రసక్తే లేదు. మా పార్టీ వాళ్లపై ఆరోపణలు ఉన్నా.. సస్పెండ్ చేశాం. కుట్రల్లో భాగంగా శవ రాజకీయాలు చేస్తున్నారు. తండ్రి చనిపోతే శవ రాజకీయం చేశారు. గత ప్రభుత్వంలో కల్తీ మద్యం తాగి జంగారెడ్డిగూడెంలో 27 మంది చనిపోతే ఎంక్వైరీ వేయలేదు.. పోస్ట్ మార్టం కూడా సరిగా నిర్వహించలేదు. ఇలాంటి వాళ్లు ఇప్పుడు శవ రాజకీయాలు చేసి రాష్ట్రంలో అలజడి సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. వాళ్లే కుట్రలు పన్నుతున్నారు... సీబీఐ ఎంక్వైరీ కావాలని అడుగుతున్నారు. ఇప్పటికే చాలా సీబీఐ కేసులున్నాయి... కాలక్షేపం చేయొచ్చని సీబీఐ విచారణ కావాలని పట్టుబడుతున్నారు. గత ప్రభుత్వంలో నాసిరకం మద్యం వల్ల చాలా మంది ఆరోగ్యాలు దెబ్బతిన్నాయి. ఏలూరులో ఒకరు చనిపోయారని చెబితే నేను అలెర్ట్ అయ్యాను.. పరీక్షలు చేయించాను. అనారోగ్య కారణాల వల్ల చనిపోయిన వాళ్లని కూడా కల్తీ మద్యంతో చనిపోయారని కుట్రలు పన్నుతున్నారు." అని ముఖ్యమంత్రి అన్నారు.

### *తప్పు చేసిన వాళ్లను వదిలిపెట్టం..*
"కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తుంది. ఎక్కడా, ఎవ్వరితోనూ మేం లాలూచీ పడం.. తప్పు చేస్తే తన మన బేధం చూడం. వ్యాపారం చేసుకోవాలంటే చేయొచ్చు... కానీ ఒళ్లు దగ్గర పెట్టుకుని పద్దతిగా వ్యాపారాలు చేసుకోవాలి. తప్పుడు ప్రచారాలు చేసిన వారి ఆటలు ఇక సాగనివ్వం. వాస్తవాలుంటే చర్యలు తీసుకుంటాం... కావాలని దుష్ప్రచారం చేస్తే వదిలి పెట్టం. ఎక్సైజ్ శాఖ సిబ్బంది కూడా సరిగా పని చేయాలి. ప్రతి చోటా చెక్స్ అండ్ బ్యాలెన్సెస్ ఉంటాయి. మద్యం ఉత్పత్తిదారుల మొదలుకుని మద్యం విక్రయాలు చేసేవారంతా పద్దతిగా పని చేయాలి.
ఎక్సైజ్ అధికారులు కానీ.. సిబ్బంది కానీ నిర్లక్ష్యంతో ఉంటే చర్యలు తప్పవు. తప్పు చేసిన వాళ్లు ఆఫీసర్లు కావచ్చు... రాజకీయ నేతలు కావచ్చు కచ్చితంగా చర్యలు ఉంటాయి. ఈ ప్రభుత్వంలో కూడా ఇలాంటివి జరిగాయని ప్రజలను నమ్మించడానికే ఈ కుట్రలు. నేరాలు వాళ్లే చేస్తారు... వాటిని ప్రభుత్వంపై మోపుతున్నారు... ఆ తర్వాత అలజడి సృష్టిస్తున్నారు. ఇదేమన్నా కొత్తా... వివేకా హత్య విషయంలో ఏమైంది..? అలజడి సృష్టించాలని ప్రయత్నిస్తే ఎవ్వర్నీ ఊపేక్షించం. గతంలో ఓ బార్ లో నకిలీ మద్యంతో మనుషుల ప్రాణాలు తీసిన వారికి ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చి గెలిపించారు.. కానీ మేం ఆరోపణలు రాగానే పార్టీ నుంచి సస్పెండ్ చేశాం. కరడు గట్టిన నేరస్తులు నేరాలు-ఘోరాలు చేసినా ధైర్యంగా అబద్దాలు చెప్పగలరు. వీక్ స్పాట్స్, వీక్ పర్సన్స్ ను ఎంచుకుని కుట్రలు పన్నుతున్నారు... అందుకే జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నా. గతంలో ఎవ్వరైనా ప్రభుత్వాన్ని ప్రశ్నించారా..? నాటి పాలకులు ప్రశ్నించే అవకాశమిచ్చారా..? కానీ మేం ప్రశ్నలను ఆహ్వానిస్తాం... ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకుంటాం." అని ముఖ్యమంత్రి చెప్పారు.

### *సిట్ దర్యాప్తుతో మరిన్ని వాస్తవాలు..*
"నకిలీ మద్యం కట్టడికి టెక్నాలజీ వినియోగించుకుంటున్నాం... అందుకే యాప్ తెచ్చాం. బార్ కోడ్ స్కాన్ చేస్తే ఆ మద్యం బాటిల్‌కు సంబంధించిన అన్ని వివరాలు వస్తాయి. రిటైల్ షాపుల్లో కూడా స్కాన్ చేసిన తర్వాతే మద్యం అమ్మాలనే విధానాన్ని తెస్తున్నాం. వినియోగదారులు కూడా మద్యం బాటిళ్ల వివరాలను యాప్ ద్వారా చెక్ చేసుకోవచ్చు. మద్యం తయారీ తేదీ, టైమ్, బ్యాచ్ నెంబరు ఇలా అన్ని వివరాలు ఉంటాయి. ట్రేసబులిటీ, సర్టిఫికేషన్ కూడా ఉంటుంది. ఓ షాపునకు సరఫరా చేసిన మద్యం... వేరే షాపులో అమ్మడానికి కూడా వీల్లేదు. బెల్ట్ షాపులనేవి లేకుండా ఉండేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుంది. ఈ యాప్ రేపట్నుంచే వినియోగదారులకు అందుబాటులోకి వస్తుంది. నకిలీ మద్యం కేసుపై దర్యాప్తు వేగవంతం చేసేందుకు, మరింత లోతుగా విచారణ జరిపేందుకు సిట్‌తో దర్యాప్తు చేయిస్తున్నాం. ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్ కుమార్, ప్రొహిబిషన్-ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, ఐపీఎస్ అధికారులు కె చక్రవర్తి, టి శ్రీనివాసరావు, మల్లికా గార్గ్ సిట్ దర్యాప్తు బృందంలో ఉంటారు. సిట్ దర్యాప్తుతో వాస్తవాలు వెలుగులోకి వస్తాయి."అని ముఖ్యమంత్రి అన్నారు.

### *విశాఖ పెట్టుబడుల సదస్సుకు ప్రధానిని ఆహ్వానిస్తాం..*
"14వ తేదీన చారిత్రక ఒప్పందం కుదుర్చుకోబోతున్నాం...నా రాజకీయ జీవితంలో ఇది అపూర్వ ఘట్టం. గూగుల్‌తో ఒప్పందం కుదుర్చుకుంటున్నాం. రాష్ట్రం విధ్వంసానికి గురైంది... ఇప్పుడు బ్రాండ్ ను తిరిగి పునర్ నిర్మించాం. గూగుల్ సంస్థ పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకురాబోతోంది. దేశంలో అతి పెద్ద డేటా హబ్‌గా విశాఖ మారబోతోంది. ఓవైపు డేటా సెంటర్... మరోవైపు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కరిక్యులమ్ రూపొందిస్తున్నాం. ఎప్పుడైనా ఈ స్థాయిలో పెట్టుబడులు వస్తాయని ఊహించామా..? పరిశ్రమలకు కొందరు అడ్డుపడుతున్నారు... ఇది మంచిది కాదు. పెట్టుబడులు రాకుండా చేయడం... బెదిరించడం అనేది కొందరికి ఫ్యాషన్‌గా మారింది. నవంబరులో జరిగే పెట్టుబడుల సదస్సుకు ప్రధాని మోదీని ఆహ్వానిస్తాం." అని ముఖ్యమంత్రి వెల్లడించారు.




## స్టార్ బ్యాటర్ స్మృతి మంధన సరికొత్త చరిత్ర

**విశాఖపట్నం, అక్టోబర్ 12:**
భారత మహిళల క్రికెట్ జట్టు స్టార్ బ్యాటర్ స్మృతి మంధన సరికొత్త చరిత్ర సృష్టించింది. మహిళల వన్డే క్రికెట్ చరిత్రలో ఓ క్యాలెండర్ ఇయర్‌లో 1000 పరుగులు పూర్తి చేసిన తొలి ప్లేయర్‌గా ప్రపంచ రికార్డు నెలకొల్పింది. వన్డే వరల్డ్‌కప్ 2025లో భాగంగా ఆస్ట్రేలియాతో ఇవాళ (అక్టోబర్ 12) జరుగుతున్న మ్యాచ్‌లో ఈ ఘనత సాధించింది. ఎవరూ సాధించని ఈ ఘనతను మంధన భారీ సిక్సర్‌తో చేరుకోవడం మరో విశేషం. వన్డేల్లో ఓ క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక పరుగులు (2025లో 18 ఇన్నింగ్స్‌ల్లో 1000లి పరుగులు) చేసిన బ్యాటర్ల జాబితాలో మంధన తర్వాతి స్థానాల్లో ఆస్ట్రేలియాకు చెందిన బెలిండా క్లార్క్ (1997లో 970 పరుగులు), లారా వోల్వార్ట్ (2022లో 882 పరుగులు), న్యూజిలాండ్‌కు చెందిన డెబ్బీ హాక్లీ (1997లో 880), న్యూజిలాండ్‌కు చెందిన యామీ సాటర్థ్‌వైట్ (2016లో 853) ఉన్నారు.

# ఆస్ట్రేలియా చేతిలో టీమిండియా చిత్తు

### 331 పరుగుల భారీ లక్ష్యం ఛేదింపు.. మహిళల వన్డే ప్రపంచ కప్ .. ఆస్ట్రేలియాకు మూడో విజయం.. భారత్‌కు వరుసగా రెండో ఓటమి..




**విశాఖపట్నం, అక్టోబర్ 12:**
మహిళల వన్డే ప్రపంచ కప్ 2025లో భాగంగా విశాఖపట్నంలో జరిగిన హై-వోల్టేజ్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా మహిళల జట్టు మరోసారి టీమిండియాను చిత్తు చేసింది. ఉత్కంఠభరిత పోరులో ఆస్ట్రేలియా కెప్టెన్ అలిస్సా హీలీ మెరుపు సెంచరీ (142 పరుగులు) సాయంతో 331 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించింది. మహిళల వన్డే క్రికెట్ చరిత్రలోనే ఇది అతిపెద్ద సక్సెస్‌ఫుల్ రన్ ఛేజ్ రికార్డు. ఈ విజయంతో ఆస్ట్రేలియా టోర్నీలో తమ మూడో విజయాన్ని నమోదు చేయగా, భారత్‌కు ఇది వరుసగా రెండో ఓటమి.

టాస్ గెలిచిన ఆస్ట్రేలియా బౌలింగ్ ఎంచుకోగా, టీమ్ ఇండియా బ్యాటింగ్‌కు దిగింది. గత మూడు మ్యాచ్‌ల్లో ఫామ్ కోల్పోయిన ఓపెనర్లు స్మృతి మంధాన, ప్రతికా రావల్ ఈ మ్యాచ్‌లో అద్భుతంగా రాణించారు. ఈ ఓపెనింగ్ జోడీ తొలి వికెట్‌కు 25 ఓవర్లలో ఏకంగా 155 పరుగులు జోడించింది. మంధానా 66 బంతుల్లో 80 పరుగులు, ప్రతికా రావల్ 75 పరుగులు చేసి వెనుదిరిగారు. ఆ తర్వాత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, జెమీమా రోడ్రిగ్జ్, హర్లీన్ డియోల్ వంటి వారు చిన్న, వేగవంతమైన ఇన్నింగ్స్‌లు ఆడినా, ఎవరూ పెద్ద స్కోరు చేయలేదు. చివరి 6 వికెట్లు కేవలం 36 పరుగులకే కోల్పోవడంతో, టీమిండియా 48.5 ఓవర్లలో 330 పరుగులకే ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా బౌలర్లలో అనాబెల్ సదర్లాండ్ 5 వికెట్లు తీసి భారత్ పతనానికి కారణమైంది.

331 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడం మహిళల క్రికెట్‌లో ఒక అసాధారణమైన సవాలు. కానీ ఆస్ట్రేలియా కెప్టెన్ అలిస్సా హీలీ ఈ లక్ష్యాన్ని సుసాధ్యం చేసింది. హీలీ, ఫోబ్ లిచ్‌ఫీల్డ్ జోడీ 11.2 ఓవర్లలోనే 85 పరుగులు జోడించి శుభారంభం ఇచ్చింది. కెప్టెన్ అలిస్సా హీలీ కేవలం 84 బంతుల్లోనే తన 6వ వన్డే సెంచరీని నమోదు చేసింది. హీలీ (142 పరుగులు), ఆష్లీ గార్డ్‌నర్ (45 పరుగులు) కలిసి 95 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. చివరి వరకు పోరాడిన ఆస్ట్రేలియా జట్టు 49 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి, మహిళల వన్డే చరిత్రలో అతిపెద్ద సక్సెస్‌ఫుల్ రన్ ఛేజ్ రికార్డును నెలకొల్పింది. ఒకానొక దశలో ఆస్ట్రేలియా విజయం సులువుగా కనిపిస్తున్నా, అమన్‌జోత్ కౌర్‌తో సహా భారత బౌలర్లు 38 పరుగుల వ్యవధిలో హీలీ, గార్డ్‌నర్‌తో సహా 4 వికెట్లు తీసి మ్యాచ్‌ను మళ్లీ ఉత్కంఠగా మార్చారు.

ఈ సమయంలో గాయం కారణంగా రిటైర్డ్ హర్ట్‌గా వెళ్లిన ఎల్లీస్ పెర్రీ (47 నాటౌట్) మళ్లీ క్రీజులోకి వచ్చి, కిమ్ గార్త్‌తో కలిసి జట్టును గెలిపించింది. 49వ ఓవర్ చివరి బంతికి పెర్రీ సిక్స్ కొట్టి ఆస్ట్రేలియాకు 3 వికెట్ల తేడాతో విజయాన్ని అందించింది.

***దిగజారిన భారత్ స్థానం***

ఆస్ట్రేలియా చేతిలో భారత్ ఓటమి తర్వాత పాయింట్స్ టేబుల్‌లో మార్పులు వచ్చాయి. డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా జట్టు భారత్‌పై సాధించిన విజయంతో కలిపి టోర్నీలో తమ మూడో విజయాన్ని నమోదు చేసుకుంది. నాలుగు మ్యాచ్‌లు ఆడిన ఆస్ట్రేలియా ప్రస్తుతం 7 పాయింట్లతో మళ్లీ అగ్రస్థానానికి చేరుకుంది. శ్రీలంకతో జరిగిన ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కావడంతో ఆసీస్‌కు ఇతరులతో పాయింట్లు పంచుకోక తప్పలేదు. దీంతో, గతంలో టాప్‌లో ఉన్న ఇంగ్లాండ్‌ను వెనక్కి నెట్టి ఆస్ట్రేలియా తిరిగి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది.

టీమిండియాకు ఈ టోర్నీలో ఇది వరుసగా రెండో ఓటమి. గతంలో సౌత్ ఆఫ్రికాపై కూడా భారత్ ఓటమి పాలైన విషయం తెలిసిందే. నాలుగు మ్యాచ్‌లు ఆడిన భారత జట్టు 4 పాయింట్స్ సాధించి ప్రస్తుతానికి మూడో స్థానంలోనే కొనసాగుతోంది. అయితే, వరుస ఓటముల కారణంగా భారత జట్టు నెట్ రన్‌రేట్ గణనీయంగా పడిపోయింది. ప్రస్తుతం నాలుగో స్థానంలో ఉన్న సౌతాఫ్రికా జట్టుకు కూడా 4 పాయింట్లు ఉన్నాయి. ఈరోజు జరగబోయే మ్యాచ్‌లో సౌత్ ఆఫ్రికా బంగ్లాదేశ్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా గెలిచినట్లయితే, నెట్ రన్‌రేట్ పరంగా అది భారత్‌ను దాటి మూడో స్థానాన్ని కైవసం చేసుకునే అవకాశం ఉంది. ఒకవేళ అదే జరిగితే, భారత జట్టు ఒక స్థానం పడిపోయి నాలుగో స్థానంలోకి దిగజారే ప్రమాదం ఉంది.

# చేనేత-లేపాక్షి రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### బీసీ హాస్టల్స్‌లో మౌలిక సదుపాయాల కల్పన.. విద్యార్థుల ఆరోగ్య సంరక్షణపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి.. మంత్రి ఎస్. సవిత..

**కోనసీమ, అక్టోబర్ 12:**
రాష్ట్రంలో బీసీ హాస్టల్స్‌లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచే దిశగా చర్యలు వేగవంతమవు తున్నాయని రాష్ట్ర బీసీ సంక్షేమ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి శ్రీమతి ఎస్. సవిత తెలిపారు. ఆదివారం స్థానిక ప్రవేటు సమావేశ మందిరంలో (షెల్టాన్ హెూటల్) ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బీసీ సంక్షేమ, చేనేత, జౌళి , లేపాక్షి శాఖ అధికారులతో మంత్రి సవిత సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ సంక్షేమం, విద్యా వసతుల మెరుగుదల బీసీ హాస్టల్స్‌లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. “సామాజిక బాధ్యత కింద సిఎస్ఆర్ భాగస్వామ్యం ద్వారా బీసీ హాస్టల్స్ అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సదుపాయాలు నిరంతరంగా అందించాలి” అని సూచించారు. “దోమలు రాకుండా మెస్‌లను శుభ్రంగా నిర్వహించాలన్నారు. వేడి చల్లార్చిన నీరు, తాజాగా వండిన ఆహారం మాత్రమే విద్యార్థులకు అందించాలన్నారు. విశ్రాంతి గదులు, తరగతి గదులు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బయట ఆహారం తీసుకురావద్దని మంత్రి ఆదేశించారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం బీసీ వర్గాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని మంత్రి ఎస్. సవిత పేర్కొన్నారు. బీసీ వర్గాల ఆర్థిక, సామాజిక, విద్యా స్థాయిని పెంచే దిశగా ప్రభుత్వం సమన్వయంతో ముందుకు సాగుతుందని తెలిపారు. చేనేత, లేపాక్షి, అప్కో సంస్థల ద్వారా బీసీ వృత్తివర్గాలకు మార్కెట్ లింకులు కల్పించడం, విక్రయాలు పెంచడం, స్వయం ఉపాధికి ప్రోత్సాహం ఇవ్వడం ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని వివరించారు. బీసీ విద్యార్థుల విద్యా భవిష్యత్తు సుస్థిరం కావడానికి వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడమే కాకుండా, ఆరోగ్యం, భద్రత, నాణ్యమైన విద్యపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు.

“ప్రతి వసతి గృహం, గురుకుల పాఠశాలలో సీసీ కెమెరాలు, మినరల్ వాటర్ ప్లాంట్లు, ఇన్వర్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి. విద్యార్థుల తల్లిదండ్రులు వారితో మాట్లాడేందుకు కాయిన్ ఫోన్ సౌకర్యం కూడా కల్పించామన్నారు.

మధ్యాహ్న భోజన పథకం అమలు, వసతి గృహాల పరిశుభ్రతపై మాట్లాడుతూ,

“వసతి గృహాల్లో ఉన్న విద్యార్థు లను మన పిల్లలుగా భావించి, ప్రతి అధికారి బాధ్యతగా చూడాలన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు తరచూ గురుకుల పాఠశాలలు, వసతి గృహాలు సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలు, హాస్టల్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించాలనీ సూచించారు. వాతావరణ మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి. “తల్లితండ్రులు ఎంతో విశ్వాసంతో పిల్లల్ని హాస్టల్స్‌కు పంపుతున్నారు. ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం మన బాధ్యత. పిల్లల విద్య, ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు.

చేనేత, లేపాక్షి రంగాలపై మాట్లాడుతూ “ఆప్కో, లేపాక్షి విక్రయాలు పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అప్కో లో రెడీమేడ్ వస్త్రాలు కూడా అందుబాటులోకి తీసుకుని రావడం జరిగిందనీ, మేక్ ఇండియా - మేడ్ ఇండియా దిశగా స్వదేశీ ఉత్పత్తులను ప్రజల్లోకి తీసుకుని వెళ్ళడం, అలవాటుగా మార్చుకోవడం లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. నాణ్యమైన లేపాక్షి ఉత్పత్తులను పెద్ద ఎత్తున ప్రదర్శించి, ప్రచారం కల్పించాలన్నారు. హ్యాండ్లూమ్, టెక్స్టైల్ రంగాల్లో ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాలను లబ్ధిదారులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి జిల్లాల్లో పథకాల అమలులో మరింత వేగం అవసరం” అని తెలిపారు. ఆ క్రమంలో ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో 16 అప్కో షాప్స్ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.


మాట్లాడుతున్న మంత్రి సవిత

ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి, ఆంధ్రప్రదేశ్ బీసీ కోఆపరేటివ్ గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి బి. శశాంక, బీసీ కార్పొరేషన్ ఇ.డి. శ్రీనివాస్, ఆప్కో జీఎం కే. పెద్దిరాజు, ఏబీసీడబ్ల్యూఒ ముత్యాల సుబ్బారావు, లేపాక్షి అధికారులు, మూడు జిల్లాల ఇతర క్షేత్ర స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## షెర్రీ సింగ్‌కు మిసెస్ యూనివర్స్ కిరీటం

### అంతర్జాతీయ అందాల పోటీల్లో భారత పతాకం రెపరెపలు..

**మనీలా, అక్టోబర్ 12:**
అంతర్జాతీయ అందాల పోటీల్లో భారత పతాకం రెపరెపలాడింది. భారత్‌కు చెందిన షెర్రీ సింగ్ మిసెస్ యూనివర్స్ 2025 కిరీటాన్ని దక్కించుకున్నారు. ఈ ఘనత సాధించిన తొలి భారతీయురాలిగా చరిత్రలో తన పేరును లిఖించుకున్నారు. ఫిలిప్పీన్స్‌లోని మనీలాలో జరిగిన 48వ ఎడిషన్ పోటీలో ప్రపంచ వ్యాప్తంగా ఆమె 120 మందితో పోటీ పడి కిరీటాన్ని దక్కించుకున్నారు. తొమ్మిదేండ్ల క్రితం వివాహమై ఒక కుమారుడు ఉన్న షెర్రీ సింగ్ విజేతగా నిలిచిన తర్వాత ‘ఈ విజయం కేవలం నా ఒక్కదానిదే కాదు. హద్దులు దాటి కలలు కనే ప్రతి మహిళదీ. బలం, దయ, పట్టుదల మహిళ నిజమైన అందానికి నిదర్శనం అని నేను ప్రపంచానికి చూపాలనుకుంటున్నాను’ అని పేర్కొన్నారు. తనను విజేతగా ప్రకటించిన తర్వాత ఆమె భారత జెండాను చేతబట్టి తీవ్ర ఉద్వేగానికి గురయ్యారు. చరిత్రాత్మకమైన ఈ విజయం భారత్‌ను గర్వపడేలా చేసిందని మిస్ యూనివర్స్ పోటీ నిర్వాహకులు ప్రశంసించారు. ఆమెకు ఇన్‌స్టాలో 2.5 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు.



## కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి సన్నిధిలో జూనియర్ ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీ ప్రణతి

**కాణిపాకం, అక్టోబర్ 12:**
కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని జూనియర్ ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీ ప్రణతి, ఆమె తమ్ముడు ప్రముఖ హీరో నార్నె నితిన్, భార్య శివాని ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయ తీర్థ ప్రసాదాలతో పాటు చిత్రపటాన్ని బహుకరించారు. నార్నె నితిన్కు శుక్రవారం హైదరాబాద్లో ఘనంగా పెళ్లి జరిగింది.

## ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 24 వేలు ఇవ్వాలి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధనలక్ష్మి ..

**కదిరి, అక్టోబర్ 12:**
ఆశా వర్కర్లతో 24 గంటలు పని చేయించడమే కాదు కనీస వేతనం 24 వేల రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధనలక్ష్మి డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ యూనియన్ రెండవ జిల్లా మహాసభ కదిరి కోనేరు సర్కిల్‌లోని శ్రీ ఎస్.కె ఫంక్షన్ హాల్ జిల్లా అధ్యక్షురాలు త్రివేణి గారి అధ్యక్షతన జరిగిన మహాసభకు ముఖ్య అతిథులుగా ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ధనలక్ష్మి , సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి .ఓబుల్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలని, పనిభారాన్ని తగ్గించి, ప్రభుత్వ సెలవులు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ ఆశా వర్కర్లకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని అనేక సందర్భాలలో వినతి పత్రాలు ఇచ్చినా ప్రభుత్వం స్పందించలేదన్నారు. గత 18సంలుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ‘ఆశా’ల పట్ల ప్రభుత్వం వీరి సేవలను గుర్తించి న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయి అని అన్నారు. ఆశా వర్కర్లకు సంబంధం లేని పనులు రోజూ విలేజ్ క్లినిక్, సచివాలయాల్లో ఉదయం 9 గంల నుండి సాయంత్రం 5 గంల వరకు ఉండాలని, క్లినిక్లు శుభ్రం చేయించడం, ఓ.పి వర్క్, అటెండర్ పనులు చేయించడంతో పాటు ఉదయం, సాయంత్రం రెండు సార్లు రిజిస్టర్లో సంతకాలు చేయించాలని అధికారులు ఇబ్బందులకు గురి చేయడం బాధాకరమన్నారు. రికార్డులకు సొంత డబ్బులు పెట్టి కొనాలని, సంబంధం లేని ఆన్లైన్ వర్కులన్నీ సొంత ఫోన్ ద్వారా చేయాలని వేధించడం,బెదిరింపు లకు గురి చేయడం సరైంది కాదన్నారు. రాష్ట్ర మహాసభల్లో ఆశా వర్కర్ల సమస్యలపై చర్చించి రాబోవు రెండు సంవత్సరాల్లో పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చి కనీస వేతనాలు అమలు చేయించేంతవరకు పోరాడుతామని హెచ్చరించారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా 30 మందితో ఎంపిక చేశారు. అధ్యక్షురాలుగా రాధమ్మ, ప్రధాన కార్యదర్శిగా సౌభాగ్య, కోశాధికారిగా రమాదేవి, ఉపాదాక్షులుగా త్రివేణి, మంజుల అంజినమ్మ, నారాయణమ్మ, మహాలక్ష్మి, సహాయ కార్యదర్శులుగా మమత, ముంతాజ్, చెన్న కృష్ణమ్మ, చంద్రకళను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌభాగ్య సిఐటియు జిల్లా కోశాధికారి సాంబశివ సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు.




## పాముదుర్తి గ్రామంలో గ్రామ సభ

**కదిరి, అక్టోబర్ 12:**
జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రాత్రి వేళల్లో సమస్య ఆత్మకమైన గ్రామాలను పోలీసు అధికారులు సందర్శించి ప్రస్తుతం జరుగుతున్న నేరాలు వంటి వాటిపై ప్రజలకు అవగాహన నిర్వహించి వారిని చైతన్య పరచాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు .అందులో భాగంగా ఆదివారం రాత్రి బుక్కపట్నం మండలంలోని పాముదర్తి గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పేకాట, గంజాయి, అక్రమ మద్యం, నాటు సారా విక్రయిస్తే అటువంటి వారిపై పోలీసు శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సైబర్ క్రైమ్, భూతగాదాలు, మహిళలు చిన్నారులపై జరిగే నేరాలు , చీటింగ్ , సోషల్ మీడియా పోస్టులు,పోక్స్ కేసుల వంటి వాటిపై గ్రామ సభ నిర్వహించారు. అదేవిధంగా నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఉంటుందని ఎక్కడైనా గొడవలు సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నేరాలు నియంత్రణ కోసం పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**ఆళ్లగడ్డ, అక్టోబర్ 12:**
కర్నూలు- చిత్తూరు జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. కారులో తిరుపతి నుంచి నంద్యాలకు వస్తుండగా నిద్ర మత్తు కారణంగా కారు నడుతున్న వ్యక్తి చెట్టును ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడ మృతి చెందగా, ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఆళ్లగడ్డ డీఎస్పీ కొలికేపూడి ప్రమోద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రోడ్డు ప్రమాదంలో కమలాపురం కు చెందిన పిచ్చిరెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. పిచ్చిరెడ్డి తిరుపతిలో మారుతి షోరూంలో సేల్స్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కొత్త కారును తిరుపతి నుంచి హైదరాబాద్‌కు డెలివరీ ఇచ్చేందుకు వెళ్తున్నాడు. మార్గమధ్యంలో కడప వద్ద ఇద్దరు ప్రయాణికులను కారులో ఎక్కించుకున్నాడు. ఆళ్లగడ్డ నియోజకవర్గం పరిధిలోని గూబుగుండం మెట్ట వద్దకు వచ్చేసరికి పిచ్చిరెడ్డి నిద్రమత్తులో అదుపుతప్పి కారును చెట్టును ఢీ కొట్టాడు. కడప వద్ద ఎక్కిన ప్యాసింజర్లలో ఒకరైనా నజీర్ హుస్సేన్ (31) అక్కడికక్కడే మృతి చెందాడు. ఇతను కడప పట్టణానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. కారులో ఉన్న మరో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన వారిని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ ప్రమోద్ తెలిపారు




# ఆంధ్రాకింగ్ టీజర్ విడుదల

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని , భాగ్యశ్రీ బోర్సే జంటగా తెరకెక్కిన మూవీ ' ఆంధ్రా కింగ్ తాలూకా '. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' ఫేమ్ పి. మహేష్ బాబు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మాస్ ఎంటర్‌టైనర్‌ని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. వివేక్-మెర్విన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో మేకర్స్ అప్పుడే ప్రమోషన్లు మొదలుపెట్టేశారు. ఈ నేపథ్యంలోనే ఆదివారం నాడు టీజర్ వదిలారు. ఈ మూవీలో కన్నడ రియల్ స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో కనిపించనుండగా, ఆయన్ని ఆరాధించే వీరాభిమానిగా రామ్ కనిపించనున్నాడు. తాజాగా విడుదల చేసిన టీజర్ రామ్ ఆయనకు డైహార్డ్ ఫ్యాన్ అనే అంశాన్ని హైలైట్ చేశారు. రామ్ ఎనర్జీ, మాస్ డైలాగ్స్ టీజర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. అలాగే గోదావరి అందాల నడుమ హీరో హీరోయిన్ల ప్రేమకథని మరింత అందంగా




చూపించే ప్రయత్నం చేశారు. ఈ మూవీలో రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ తదితరులు ఇతర ముఖ్యపాత్రల్లో కనిపిస్తున్నారు.

# ప్రభాస్ ఫౌజీ..1940 హిస్టారికల్ మూవీ



ప్రభాస్ హీరోగా 'ఫౌజీ' చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే! ఈ చిత్రం రాఘవపూడి దర్శకత్వంలోమైత్రీ మూవీస్ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇందులో ఇమాన్వీ కథానాయికగా పరిచయమవుతుంది. బిన్నమైన కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రం గురించి ఎలాంటి వివరాలు బయటకు రానివ్వకుండా మేకర్స్ చిత్రీకరణ చేస్తున్నారు. అత్యంత గోప్యంగా ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. ఈ సినిమా పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 1940 నేపథ్యంలో జరిగే హిస్టారికల్ రొమాంటిక్ డ్రామాగా 'ఫౌజీ' తెరెకెక్కబోతున్నట్టు ప్రచారం కొనసాగుతోంది. ఇందులో ప్రభాస్ సైనికుడిగా కనిపించబోతున్నట్టు సమాచారం. ఇప్పటికే 60శాతం షూటింగ్ పూర్తయినట్టు తెలిసింది. ఇంకా ప్రభాస్‌కు 35 రోజుల షూటింగ్ పోర్షన్ ఇందులో మిగిలి ఉంది. అయితే ఈ సినిమా తర్వాత 'ఫౌజీ ప్రీక్వెల్' కూడా ఉంటుందంటున్నారు. అంతా అనుకూలిస్తే వచ్చే ఏడాది ఆగస్టు నెలలో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి 'మైత్రీ మూవీస్' సంస్థ ప్రయత్నిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాల నుంచి సమాచారం. విశాల్ చంద్ర శేఖర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. దర్శకుడు హను రాఘవపూడి సున్నితమైన భావోద్వేగాలను చిత్రీకరించడంలో సిద్ధహస్తుడు కావడంతో, చాలా కాలం తరువాత ప్రభాస్ నుంచి ప్రేమ కథ కావడంతో 'ఫౌజీ'పై అంచనాలు భారీగా ఉన్నాయి. ప్రభాస్ అభిమానులను ఎంతవరకు ఈ మూవీ ఆకట్టుకుంటుందో వేచి చూడాల్సిందే..


# అల్లు అర్జున్ ఇప్పుడు గొప్ప హీరో



మెగా హీరో సాయిదుర్గా తేజ్ మళ్లీ సోషల్ మీడియాలో చర్చనీయాంశమయ్యాడు. తాజాగా హైదరాబాద్‌లో జరిగిన ది ఫాస్ట్ క్యూరియస్ - ఆటో ఎక్స్పో 2025 ఈవెంట్‌లో పాల్గొన్న తేజ్ అభిమానులతో ముచ్చటించే సమయంలో అల్లు అర్జున్ గురించి చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. తేజ్‌ను ఒక అభిమాని "అల్లు అర్జున్ గురించి మీ అభిప్రాయం ఏమిటి?" అని అడగ్గా.. ఆయన కాస్త ఇబ్బంది పడుతూనే ఆన్సర్ ఇచ్చాడు. 'అల్లు అర్జున్ ఇప్పుడు ఇండియాలోని బిగ్గెస్ట్ హీరోల్లో ఒకరు. చాలా గొప్పోడు అయిపోయాడు" అని అన్నారు. తేజ్ కామెంట్స్‌పై సోషల్‌మీడియాలో బన్నీ అభిమానులు విరుచుకుపడుతున్నారు. కొందరు "తేజ్‌కి బన్నీంటే ఇష్టం లేదు", " ఎప్పుడూ మెగా హీరోల వెంటే ఉంటాడు", 'ఆయన మాటల్లో అల్లు అర్జున్‌పై ఈర్ష్య కనిపిస్తోంది' అంటూ కామెంట్లు చేస్తున్నారు. గతంలో జనసేన ఎన్నికల సమయంలో అల్లు అర్జున్ తన స్నేహితుడైన వైసీపీ అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డికి సపోర్ట్ చేయడం పెద్ద వివాదానికి దారితీసింది. ఆ ఘటనతో మెగా కుటుంబం, అల్లు కుటుంబం మధ్య విభేదాలు వచ్చినట్లు వార్తలొచ్చాయి. ఆ సమయంలో సాయి ధరమ్ తేజ్ కూడా సోషల్ మీడియాలో అల్లు అర్జున్‌ని అన్ ఫాలో చేసినట్లు వార్తలు వచ్చాయి. అప్పటి నుంచి ఈ ఇద్దరి మధ్య మాటలు లేవని చెప్పుకుంటారు. ఇప్పుడు తేజ్ మళ్లీ బన్నీ గురించి మాట్లాడడంతో ఆ చర్చ మళ్లీ చెలరేగింది. ఇటీవల అల్లు కనకరత్నమ్మ మరణించినప్పుడు అల్లు అర్జున్, పవన్ కళ్యాణ్ ఎంతో ఆప్యాయంగా పలకరించుకోవడం, ముచ్చట్లు చెప్పుకోవడంతో మెగా, అల్లు ఫ్యామిలీల మధ్య గొడవలన్నీ సమసిపోయినట్లేనని అందరూ అనుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అల్లు అర్జున్ గురించి సాయిదుర్గా తేజ్ పాజిటివ్‌గా మాట్లాడటాన్ని మెగా ఫ్యాన్స్ ప్రశంసిస్తుంటే, బన్నీ ఫ్యాన్స్ మాత్రం విమర్శిస్తున్నారు.

# దీపావళికి తెలుసు కదా..!

సినిమాల్లో చిన్న చిన్న క్యారెక్టర్లు చేస్తూ హీరోగా మారాడు సిద్ధు జొన్నలగడ్డ. 'డీజే టిల్లు'తో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ తెచ్చుకున్న ఆయన అప్పటి నుంచి వెనుదిరిగి చూడలేదు. డిఫరెంట్ రోల్స్, స్లాంగ్‌తో ప్రేక్షకుల్లో తనకంటూ ప్రత్యేకమైన ఫ్యాన్‌బేస్ ఏర్పరచుకున్నాడు. టీజీ టిల్లు, టిల్లు స్క్వేర్ చిత్రాలతో భారీ విజయాలు అందుకున్న సిద్ధు అదే ఉత్సాహంతో వరుసగా కొత్త ప్రాజెక్టులలో నటిస్తూ బిజీగా ఉన్నాడు. ఇటీవల ఆయన నటించిన 'జాక్' సినిమా ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోయినా సిద్ధు మనోధైర్యం మాత్రం ఏమాత్రం తగ్గలేదు. తాజాగా ' తెలుసు కదా ' అనే ప్రేమకథా చిత్రంతో మళ్లీ ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమవుతున్నాడు. దీపావళి సందర్భంగా అంటే అక్టోబర్ 17న ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా సిద్ధు ప్రస్తుతం మీడియా ఇంటర్వ్యూలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. ఈ క్రమంలో ఒక ఇంటర్వ్యూలో తన లవ్ స్టోరీని షేర్ చేయడం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.




Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.